


# జీవితం యొక్క రాత్రి వేళలు

ఆశిష్ రాయచూర్

**ఉచిత పంపిణీకి మాత్రమే**
ఆల్ పీపుల్స్ చర్చ్ మరియు వరల్డ్ ఔట్రీచ్, బెంగుళూరు, ఇండియా ద్వారా ముద్రించబడింది మరియు పంపిణీ చేయబడింది.
ప్రస్తుత ముద్రణ: 2024

**సంప్రదింపు సమాచారం**
All Peoples Church & World Outreach,
# 319, 2nd Floor, 7th Main, HRBR Layout,
2nd Block, Kalyan Nagar, Bangalore 560 043
Karnataka, INDIA

ఫోన్: +91-80-25452617
ఇమెయిల్: **bookrequest@apcwo.org**
వెబ్‌సైట్: **apcwo.org**

ప్రత్యేకంగా సూచింపబడితే తప్పించి, అన్ని వాక్య భాగాలు పరిశుద్ధ గ్రంథము, తెలుగు పాత వెర్షన్ బైబిల్(O.V. బైబిల్) నుండి తీసుకోబడ్డాయి. కాపీరైట్ © 2016 బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా. అనుమతి ద్వారా ఉపయోగించబడింది. అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

**ఆర్థిక భాగస్వామ్యం**
ఆల్ పీపుల్స్ చర్చ్ సభ్యులు, భాగస్వాములు మరియు స్నేహితుల ఆర్థిక సహకారం ద్వారా ఈ ప్రచురణ యొక్క ఉచిత పంపిణీ సాధ్యమైంది. మీరు ఈ ఉచిత ప్రచురణ ద్వారా సంపన్నులైతే, ఆల్ పీపుల్స్ చర్చి నుండి ఉచిత ప్రచురణల ముద్రణ మరియు పంపిణీకి సహాయం చేయడానికి ఆర్థికంగా సహకరించమని మేము మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. దయచేసి **apcwo.org/give**ని సందర్శించండి లేదా మీ సహకారాన్ని ఎలా అందించాలో ఈ పుస్తకం వెనుక ఉన్న "**ఆల్ పీపుల్స్ చర్చ్‌తో భాగస్వాములు కండి**" పేజీని చూడండి. ధన్యవాదాలు!

**ఉచిత వనరులు మరియు సంబంధిత వెబ్‌సైట్‌లు**
**ప్రసంగాలు:** apcwo.org/sermons | **పుస్తకాలు:** apcwo.org/books
**చర్చి యాప్:** apcwo.org/app | **బైబిల్ కళాశాల:** apcbiblecollege.org
**ఇ-లెర్నింగ్:** apcbiblecollege.org/elearn | **కౌన్సెలింగ్:** chrysalislife.org
**సంగీతం:** apcmusic.org | **పరిచారకుల సహవాసం:** pamfi.org
**ఎ.పి.సి వరల్డ్ మిషన్స్:** apcworldmissions.org

(Telugu - The Night Seasons of Life)

# జీవితం యొక్క రాత్రి వేళలు

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | జీవిత ఋతువులు | 1 |
| 2. | జీవితం యొక్క రాత్రివేళలు | 5 |
| 3. | రాత్రి ఎప్పుడు వస్తుంది? | 8 |
| 4. | రాత్రి ఎందుకు వస్తుంది? | 16 |
| 5. | అంతా చీకటిమయంగా ఉన్నప్పుడు దేవుడు ఎక్కడ ఉన్నాడు? | 21 |
| 6. | మధ్యరాత్రివేళ మనం ఏం చెయ్యాలి? | 23 |
| 7. | నా ఉదయం ఎప్పుడు ఉదయిస్తుంది? | 31 |

# 1

# జీవిత ఋతువులు

జీవితం ఒక ప్రయాణం—చాలా దశలతో కూడిన ఒక ప్రయాణం! ఒకానొక సమయంలో పసివాళ్ళగా ఉన్న మనమంతా పెరిగి పిల్లలమౌతాం, ఆ తర్వాత యుక్త వయస్సులోకి చేరుకుంటాం. ఇక దానికి అంతం లేనట్టు కనబడుతుంది! అప్పుడు యుక్తవయస్సు వచ్చింది. అప్పుడు మనలో చాలామందికి పెళ్లిళ్లు అవుతాయి, పిల్లల్ని కంటాం. ఇక ఈ పిల్లలు పెద్దవాళ్ళౌతారు, ఇల్లు విడిచి, జీవితంలోని ఇతర దశల్లోకి వెళ్తారు. అయితే, జీవితంలోని ప్రతి దశలో ఆయా ఋతువులు ఉంటాయి. మన చిన్ననాటి సంవత్సరాల్ని గుర్తు చేసుకున్నప్పుడు, మనలో ఎక్కువ మందికి సరదాగా ఐస్ క్రీంలు తిన్న సంతోష జ్ఞాపకాలు ఉండి ఉంటాయి! మనలో కొంతమందికి, మన చిన్ననాటి జ్ఞాపకాలు జగడాలతో, లేమితో నిండివుండి, మన పెదాలకి నిట్టూర్పులను తేవొచ్చు.

## జీవిత ఋతువులు

దేవుడు జీవితాన్ని ఆయా ఋతువుల గుండా వెళ్లేలా రూపొందించాడని మనం గ్రహించాలి. మనం జీవితంలో ఆయా ఋతువుల గుండా వెళ్తాం. మన జీవితంలోని ఋతువులు మారుతూ ఉంటాయి. ప్రసంగి గ్రంథము ఈ సత్యాన్ని చాలా చక్కగా వివరిస్తుంది.

**ప్రసంగి 3:1**
**ప్రతిదానికి సమయము కలదు. ఆకాశము క్రింద ప్రతి ప్రయత్నమునకు సమయము కలదు.**

**ప్రసంగి 3:11**
**దేని కాలమునందు అది చక్కగా నుండునట్లు సమస్తమును ఆయన నియమించి యున్నాడు. ఆయన శాశ్వతకాల జ్ఞానమును నరుల హృదయమందుంచి యున్నాడు గాని దేవుడు చేయు క్రియలను పరిశీలనగా తెలిసికొనుటకు అది చాలదు.**

దేవుడు అనాలోచితంగా పనిచెయ్యడని మనం గ్రహించాలి. ఆయన దేనినైనా చెయ్యడానికి అనాలోచితంగా ఆకస్మిక నిర్ణయాలు తీసుకోడు. దేవుడు "సమయాలు", "కాలాలకు" అనుగుణంగా పని చేస్తాడు. యేసు పరలోకానికి ఆరోహణమౌతుండగా, ఆయన శిష్యులు ఇశ్రాయేలుకు రాజ్యం తిరిగి ఇవ్వబడుతుందేమో తెలుసుకోవడానికి ఇష్టపడ్డారు. వారు ఆయనను, *"ప్రభువా, ఈ కాలమందు ఇశ్రాయేలుకు రాజ్యమును మరలా అనుగ్రహించెదవా"* అని అడిగారు. ఆయన వారితో, *"కాలములను (క్రోనోస్) సమయములను (కైరోస్) తండ్రి తన స్వాధీనమందుంచుకొని యున్నాడు; వాటిని తెలుసుకొనుట మీ పనికాదు"* (అపొస్తలుల కార్యములు 1:6,7) అని చెప్పాడు. సమయాలు, కాలాలను తండ్రి తన అధికారంలో ఉంచుకున్నాడు.

## 'క్రోనోస్' మరియు 'కైరోస్'

గ్రీకులో కాలాన్ని సూచించే రెండు పదాలు ఉన్నాయి. *'క్రోనోస్'* అనే పదం "కాల వ్యవధిని" లేక "క్యాలెండర్ సమయాన్ని" సూచిస్తుంది. *'కైరోస్'* అనే మరో పదం "సరైన సమయాన్ని," "అనుకూల గడియను" లేదా "నిర్ణీత సమయాన్ని" సూచిస్తుంది. దేవుడు కాల వ్యవధిని (క్రోనోస్), సరైన సమయాన్ని (*కైరోస్*) తన చేతుల్లో ఉంచుకున్నాడు.

ఇది లేఖనాల్లో తగినరీతిగా వివరించబడింది. *"అయితే కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను; ఆయన స్త్రీయందు పుట్టి...ధర్మ శాస్త్రమునకు లోబడినవాడాయెను"* (గలతీయులకు 4:4,5). కాలము సంపూర్ణమైనప్పుడు (క్రోనోస్), మనుష్యులను తనతో సమాధానపరచుకోవడానికి, దేవుడు తన కుమారుని లోకంలోకి పంపాడు. "నిర్ణీత కాలం" సంపూర్ణమైనప్పుడు "అనుకూల సమయం" వస్తుంది. "కాలం పరిపూర్ణమైనప్పుడు" దేవుడు తన కుమారుని పంపాడు. దేవుడు పనిచేసే విధానం ఇలా ఉంటుంది. దేవుడు భూమి మీద జీవిత ఋతువులతో మమేకమై ఉంటాడు. దేవుడు ఈ భూమిమీద మనుష్యుల పనులకు సంబంధించిన సమయాలను, కాలాలను మారుస్తుంటాడు.

## దేవుడు సమయాలను, కాలాలను మారుస్తాడు

**దానియేలు 2:21**

**ఆయన కాలములను సమయములను మార్చువాడై యుండి, రాజులను**

**త్రోసివేయుచు నియమించుచు ఉన్నవాడును, వివేకులకు వివేకమును జ్ఞానులకు జ్ఞానమును అనుగ్రహించు వాడునై యున్నాడు.**

దేవుడు భూమి మీద సమయాలను, కాలాలను నియంత్రించి ప్రభావితం చేస్తుంటాడు. విశ్వాసులుగా, మన జీవిత సమయాలు మరియు ఋతువులు ఆయన చేతుల్లో ఉన్నాయనే నిశ్చయత కలిగివున్నాం. మనకు ఈ అద్భుత నమ్మకం, నిరీక్షణ ఉన్నాయి. *"నా కాలగతులు నీ వశములోనున్నవి, నా శత్రువుల చేతిలోనుండి నన్ను రక్షింపుము. నన్ను తరుమువారినుండి నన్ను రక్షింపుము"* (కీర్తనల గ్రంథము 31:15). ఈ వచనంలో వాడిన "కాలం" అనే హెబ్రీ పదం మన జీవితం యొక్క "ఇప్పుడు" అలాగే "ఎప్పుడు" లను సూచిస్తుంది. మన జీవితం యొక్క "ఇప్పుడు" అలాగే "ఎప్పుడు"లు దేవుని చేతుల్లో ఉన్నాయి. ఆయన వాటి మార్పుని సరిగ్గా ఉండేలా ఏర్పాటుచేస్తాడు. మనలో కొంతమంది సరైన ఉద్యోగం ఎప్పుడు వస్తుంది లేదా సరైనవాళ్లతో పెళ్లి అవుతుందో లేదో అని అనవసరంగా ఆందోళన చెందుతుంటాం. మన జీవితం యొక్క "ఎప్పుడులు" ఆయన చేతుల్లో ఉన్నాయనే నిశ్చయతలో విశ్రాంతి తీసుకోవడం మనం నేర్చుకోవాలి. జీవితం యొక్క ఋతువుల గురించి తెలుసుకొని అర్థం చేసుకోవడానికి జ్ఞానం కావాలి. మనం వాటి మార్పులగురించి సున్నితంగా ఉండి వాటికి తగ్గట్టుగా స్పందించాలి.

*"ధర్మము నాచరించువారికి కీడేమియు సంభవింపదు. సమయము వచ్చుననియు, న్యాయము జరుగుననియు జ్ఞానులు మనస్సున తెలిసికొందురు"* (ప్రసంగి 8:5) ప్రతిదానిని చేయడానికి, సరైన నిర్ణయం చేయడానికి సరైన సమయమంటూ ఉంటుంది. ఏది ఎప్పుడు చేయాలో వివేచించ గలవాడే జ్ఞానవంతుడు. 1 దినవృత్తాంతములు 12:32 సమయాలను ఎరిగిన ఇశ్శాఖారు కుమారుల గురించి మాట్లాడుతుంది. వీరు సమయోచిత జ్ఞానముకలిగి ఇశ్రాయేలీయులు చేయతగినదేదో దాని నెరిగియున్నవారు. మనం ఎవరి గురించైనా సమయాలు మరియు కాలాలు అర్థం చేసుకుంటారు అని చెప్తే, మనం చెప్పేది ఏంటంటే ఆ వ్యక్తి ఆ క్షణంలో ఏం చెయ్యాలో తెలిసినవాడు. ప్రతి జీవిత ఋతువులో నిర్దిష్టంగా చెయ్యవలసింది ఏదో ఒకటి ఉంటుంది. మనం ఏదైనా ఒక ఇబ్బందిలో చిక్కుకొని ఏం చెయ్యాలా అని ఆలోచించే పరిస్థితి వస్తే, అక్కడే ఆగి మనం ఏ జీవిత ఋతువులో ఉన్నామో సమీక్షించుకోవడం తెలివైన పని అవుతుంది. ఉదాహరణకి, ఒక వ్యక్తి పదవ తరగతిలో ఉండి, పెళ్లి గురించి ఆలోచించడం తెలివితక్కువ

పని. పెళ్లి మంచి సంగతే, కానీ పదవ తరగతిలో ఉన్న పిల్లవాడికి, ఇది పూర్తిగా "అకాలపు" పని, చెయ్యగూడని పని. మన జీవితంలోని ప్రతి ఋతువులో తప్పక చేయవలసినది ఏదో ఒకటి ఉంటుంది. ప్రతి ఋతువుకి సాధించవలసిన నిర్దిష్టమైన పనులతో కూడిన ఒక కారణం ఉంటుంది. మీరు ఉన్న జీవిత ఋతువు ఏంటో అర్థం చేసుకొని, ఆ ఋతువులో చేయవలసింది ఏంటో దాన్ని చేయాలి.

# 2

# జీవితం యొక్క రాత్రివేళలు

## రాత్రివేళ లక్షణాలు

మనమంతా జీవితంలోని ఆయా ఋతువుల గుండా వెళ్తుంటాం. మనం కొన్ని అద్భుతమైన జీవిత ఋతువులను అనుభవిస్తుండగా, ప్రత్యేకంగా అద్భుతంగా లేని కాలాలగుండా కూడా ప్రయాణించవలసి ఉంటుంది. మనం ఆ కాలాలను మన జీవితపు "రాత్రి వేళలు"గా పిలవొచ్చు. మనమంతా "పగలు" మరియు "రాత్రుళ్ళ" గుండా వెళ్తుంటాం.

రాత్రి వేళలకుండే కొన్ని గుర్తులు ఇక్కడ చూద్దాం.

### *చీకటి*

జీవితపు రాత్రివేళ సరిగా కనబడని ఋతువు. ముందున్న బాట అంధకారంగా మరియు నిరుత్సాహంగా అనిపిస్తుంది. నిన్నమొన్నటి వరకు, ఆ త్రోవ ప్రకాశమానంగా మరియు తేటగా కనబడి ఉండవచ్చు కానీ, అకస్మాత్తుగా అంతా చీకటిగా అనిపిస్తుంది. పరిస్థితి నిరాశాజనకంగా ఉంటుంది, మరియు భవిష్యత్తు ప్రతికూలంగా ఉంటుంది. మనం తర్వాత ఏం చేయాలో నిర్ణయించుకోలేం.

### *స్తబ్ధత*

అంతా నిశ్శబ్దంగా, కదలకుండా, మరియు అచేతనంగా అనిపిస్తుంది. ఏమీ జరుగుతున్నట్టు అనిపించదు. మనం ప్రార్థన చేసినా, దేవుణ్ణి వెదకినా, ఏమీ జరుగుతున్నట్టు కనిపించదు. మన ప్రార్థనలకు జవాబు రానట్టే ఉంటుంది. ఏదో సాధించాలని మనం చేసే ప్రయత్నాలు నిష్ప్రయోజనంగా కనిపించవచ్చు. మన పరిస్థితులకి దేవుని వాక్యాన్ని అన్వయించుకున్నప్పుడు, మన విశ్వాసం నిజంగా పనిచేస్తుందా లేదా అని ప్రశ్నించే స్థితికి వచ్చి ఉండవచ్చు. అంతా స్తబ్ధంగా ఉండి సుదీర్ఘ సుదీర్ఘ ఆలస్యాలు కావడంతో, మనం దేవుని సన్నిధిని ప్రశ్నించవచ్చు

కూడా.

### *ఒంటరితనం*

ఒంటరితనం మన స్థిరమైన భాగస్వామి అయినట్టు ఉంటుంది. మన గురించి ఎవ్వరూ పట్టించుకోనట్టు అనిపించవచ్చు. మనం దేనిగుండా ప్రయాణిస్తున్నామో ఎవ్వరూ అర్థం చేసుకోవడం లేదనిపిస్తుంది. జీవితం చాలా ఒంటరిగా అయ్యి, నిత్యం మనతో ఉంటానన్న దేవుని వాగ్దానం అసలు నిజమేనా అని మనం ఆశ్చర్యపోవడం మొదలుపెడతాం. దేవుడు మిలియన్ల మైళ్ళ దూరంలో ఉన్నట్టు అనిపిస్తుంది!

### *అంతరంగ సంక్షోభం*

రాత్రి వేళ అనేది చాలా పెద్ద అన్వేషణ మరియు ప్రశ్నార్థకమైన సమయంగా అవ్వొచ్చు. మనం జవాబు కోసం చూసే, మనల్ని బాధించే ప్రశ్నలు చాలా ఉండొచ్చు. "నేను ఎప్పుడు పదోన్నతి పొందుతాను?" "నేను పెళ్లి చేసుకోవడానికి ఇంకా ఎంతకాలం ఆగాలి?" "పెళ్లిచేసుకోవడానికి సరైన మనిషిని ఎప్పుడు కనుక్కుంటాను?" లాంటి ప్రశ్నలు ఎదుర్కోవలసి రావొచ్చు. చాలా ప్రశ్నలు, అన్వేషణ మరియు వెతుకులాటలు జరుగుతాయి.

### *కనుమరుగవ్వడం*

గుర్తించలేకపోవడం రాత్రి పూట లక్షణం. మనకు గొప్ప తలాంతులు, నైపుణ్యతలు, సామర్థ్యతలు ఉండవచ్చు, కానీ చాలామంది వాటిని గుర్తించలేరు. మనం దాగి ఉన్నట్టు ఉన్నాం. మన గురించి ఎవరికీ తెలియదు.

ఉదాహరణకు మోషేని చూడండి. అతడు తన ప్రజలకు నాయకునిగా ఉండడానికి పిలుపు పొందాడు కానీ అరణ్యంలో గొర్రెల్ని కాస్తున్నాడు. దావీదు మరొక ఉదాహరణ. అతడు ఇశ్రాయేలు మీద రాజుగా ఉండడానికి పిలువబడ్డాడు కానీ అతడు కూడా అరణ్యంలో గొర్రెల్ని కాస్తున్నాడు. యోసేపు చెరసాలలో పడివున్నాడు. బాప్తిస్మం ఇచ్చే యోహాను మెస్సీయకు ముందు వెళ్లవలసినవాడు కానీ అరణ్యంలో మిడుతలు మరియు తేనెను తింటున్నాడు. అతడక్కడ

ఉన్నాడని కూడా ఎవ్వరికీ తెలియదు. అయితే, అతడు యేసుకు ముందు వెళ్లవలసిన వాడైనప్పటికీ, తాను అరణ్యంలో ఉండడాన్ని గురించి బాప్తిస్మం ఇచ్చే యోహాను ఒక్కసారి కూడా ప్రశ్నించలేదు. పౌలు ఓ గొప్ప అపొస్తలుడిగా ఉండడానికి పిలువబడ్డాడు, 13 సంవత్సరాలు అజ్ఞాతంలో గడిపాడు.

# 3

# రాత్రి ఎప్పుడు వస్తుంది?

మనం రాత్రి వేళల గురించి అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తుండగా, మనకి చాలా ప్రశ్నలకు జవాబుల అవసరం ఉందని గ్రహిస్తున్నాం. రాత్రివేళల్ని ఏది కలిగిస్తుంది? అవి ఎప్పుడు మరియు ఎలా వస్తాయి? నేను నా జీవితం గురించి, మరియు నేను సహించిన రాత్రి వేళల్ని గురించి ఆలోచించినప్పుడు, ఎందుకని రాత్రి వేళలు వస్తాయనే ప్రశ్నకు కనీసం నాలుగు కారణాలను నేను చూడగలిగాను.

## 1) ప్రభువే అలాంటి ఋతువుల్లోకీ మన త్రోవల్ని నడిపిస్తాడు

మనలో కొంతమంది రాత్రివేళలో ఉండి ఉండవచ్చు ఎందుకంటే దేవుడు వాటిలోకి నడిపించాడు. దానిలో ఆయనకి ఒక ఉద్దేశం ఉండి ఉండవచ్చు. *"ఒకని నడత యెహోవా చేతనే స్థిరపరచబడును"* అని బైబిల్ చెబుతుంది (కీర్తనల గ్రంథము 37:23). ఈ పుస్తకం మొదట్లో చర్చించినట్టు, బాప్తిస్మం ఇచ్చే యోహాను యొక్క ఉదాహరణను చూడండి. యేసుకు ముందు వెళ్లడానికి పిలువబడిన బాప్తిస్మం ఇచ్చే యోహాను, అతనికి ఏమి జరిగిందో ఎవరికీ తెలియకుండా తన జీవితంలోని అనేక సంవత్సరాలు అరణ్యంలో గడిపాడు. అతడు ప్రత్యక్షమవ్వవలసిన సమయం వచ్చేవరకు ఆ సమయాన్ని అరణ్యంలో గడిపాడు (లూకా సువార్త 1:80). ప్రభువు అతనితో, "నా సమయం వచ్చేవరకు, నీకు నేనిచ్చే స్థలం అరణ్యం" అని చెప్పి ఉండవచ్చు. దేవుని జ్ఞానాన్ని బాప్తిస్మం ఇచ్చే యోహాను ప్రశ్నించినట్టు ఎక్కడా వ్రాసిలేదు.

యెరూషలేము నుండి దమస్కుకు వెళ్తున్న అపొస్తలుడైన పౌలు ఉదాహరణను చూడండి. యేసు క్రీస్తును ఎదుర్కొన్నప్పుడు, అతడు ఒక శక్తివంతమైన వెలుగుని చూశాడు. దేవుడు అతన్ని రక్షించాడు. అతని జీవితంలో అతనొక అపొస్తలునిగా ఉండడం దేవుని పిలుపు. అందువల్ల,

అతడు దమస్కుకు వెళ్ళాడు, తన చూపుని తిరిగి పొందాడు, క్రీస్తుని గురించి బోధించడం మొదలుపెట్టాడు (అపొస్తలుల కార్యములు 9:19-25). అతని జీవితం ప్రమాదంలో పడి, అరేబియా ఏడారుల్లో మూడేళ్లు పరుగులెత్తాడు (గలతీయులకు 1:17,18). ఆ తర్వాత, అతడు యెరూషలేముకి వచ్చాడు, అపొస్తలులందరినీ కలిశాడు, తాను పొందిన అద్భుతమైన ప్రత్యక్షతల గురించి వారితో మాట్లాడాడు. మరోసారి, అతని జీవితం ప్రమాదంలో పడి, మళ్ళీ పారిపోయాడు- ఈసారి 13 సంవత్సరాలు వ్యవధి. ఆ కాలంలో అతని జీవితంలో జరిగిన సంఘటనల గురించి ఖచ్చితంగా ఎవరికీ తెలియదు. మనకి తెలిసిందంతా ఏంటంటే ఇంతకు మునుపు క్రైస్తవులను హింసించినవాడు ఆ తర్వాత క్రీస్తుని ప్రకటించాడు (గలతీయులకు 1:21-24). 13 సంవత్సరాలపాటు, పౌలు సిరియా మరియు కిలికియలలో ఉండి ఆ తర్వాత తార్సుకి వచ్చాడు. బర్నబా అంతియొకయ నుండి వచ్చి అతన్ని కనుగొన్నాడు. బర్నబా పౌలుని తిరిగి అంతియొకయకు తెచ్చాడు, అక్కడినుంచి, ఒక సంవత్సరంపాటు, పౌలు వాక్యాన్ని బోధించాడు (అపొస్తలుల కార్యములు 11:25,26). ఆ తర్వాత అతడు మిషనరీగా పంపబడి అపొస్తలునిగా పరిచర్య చేశాడు (అపొస్తలుల కార్యములు 13:2-4). కాబట్టి, అతడు దమస్కుకు వెళ్ళే మార్గంలో ప్రభువైన యేసును అతడు ఎదుర్కొన్నది మొదలు అతడు తన అపొస్తలిక పరిచర్యను మొదలుపెట్టే సమయానికి మధ్య వ్యవధిలో—17 సంవత్సరాలు—పౌలు ఏమి చేశాడు అనేదాని గురించి ఎక్కడా వ్రాయబడలేదు. నిశ్చయంగా, అతడు బోధిస్తూ ప్రభువుని సేవించి ఉండవచ్చని మనకి తెలుసు. అయితే, ప్రభువుకి వాటిని మన కోసం వ్రాసి ఉంచవలసినంత ప్రాధాన్యత ఉన్నట్టు అనిపించలేదు. పౌలుయొక్క ఈ సంవత్సరాలు తరచూ "నిశ్శబ్ద సంవత్సరాలు" గా పేర్కొనబడ్డాయి.

మనలో కొంతమంది రక్షణ పొందిన తర్వాత దేవుడు పనిచేయడం గురించి అవగాహన లేకపోవడం వలన, వెంటనే ప్రముఖ పరిచర్యలో ఉండాలని కోరుకుంటాం. నిశ్చయంగా, ఆయన కోసం పని చేయాలన్న మన కోరికను మరియు భారాన్ని దేవుడు గౌరవిస్తాడు, కానీ కొన్నిసార్లు, మనకి అన్నీ తెలుసని అనుకొని పొరబడుతుంటాం! అపొస్తలుడైన పౌలు, రెండింట మూడువంతుల నూతన నిబంధనను వ్రాయడానికి

పిలువబడ్డవాడు, ఎంతో ప్రత్యక్షతను పొందినవాడైనా, 17 సంవత్సరాలు అజ్ఞాతంలో గడపాల్సి వచ్చింది. అయితే, ఆ సమయాల్లోనే అతడు తన ప్రత్యక్షతను పొందుకున్నాడు.

## 2) మన సొంత పనులు/ నిర్ణయాలు/ ఎంపికల ఫలితంగా తడబడుతుంటాం

కొన్నిసార్లు, మనం తీసుకునే నిర్ణయాలవల్ల మనం రాత్రివేళల్లో పడుతుంటాం. ఉదాహరణకి, ఒక విద్యార్థి చదువుకు బదులు ఇతర పనులు చేస్తూ సమయాన్ని వెచ్చించి పరీక్షల్లో ఫెయిల్ కావచ్చు. విద్యార్థి జీవితంలో ఒక రాత్రివేళకు ఇది మంచి ఉదాహరణ. దాని వల్ల, అతనికి ఉద్యోగం పొందడం లేదా ఒక ప్రత్యేకమైన దిశగా వెళ్ళడం కష్టం కావొచ్చు. ఈ విద్యార్థి తన జీవితంలో ఈ సమయం గుండా తానెందుకు ప్రయాణిస్తున్నానని దేవుణ్ణి అడగడం పూర్తిగా అసమంజసం అవుతుంది. ఇది జరగడానికి దేవుడు "అనుమతించాడనే" నిర్ణయానికి రాకూడదు. ఎందుకంటే, ఇది పూర్తిగా ఒక వ్యక్తి చేసిన పని. ఈ విద్యార్థి బాగా చదువుకుని ఉండాల్సింది, పరీక్షలో విజయం సాధించేవాడు. అతడు అలా చేసి ఉంటే, అతని జీవితం పూర్తిగా వేరుగా ఉండేది. అలా జరిగిన వాటికి మనం దేవుణ్ణి నిందించలేం. దేవుడు మనకి స్వేచ్ఛను ఇచ్చాడు. మనం తెలివైన నిర్ణయాలు చేయకపోతే దేవుడు మన జీవితంలో కేవలం కష్టకాలంలో పడకుండా ఆపడానికి మన మీద తన చిత్తాన్ని రుద్దలేడు.

లేఖనాల నుంచి మరొక ఉదాహరణను చూడండి. మోషేకి తాను తన ప్రజలయొక్క విమోచకునిగా ఉండడానికి పిలువబడ్డాడని తెలుసు. కానీ అతని ప్రజలు అతన్ని వారి నాయకునిగా ఏకగ్రీవంగా అంగీకరిస్తారని తప్పుగా అనుకున్నాడు. అతడు ఐగుప్తులో పొందిన తర్ఫీదుతో సిద్ధపడి ధైర్యంగా వెళ్ళాడు. అతడు ఒక హెబ్రీయుడు, ఐగుప్తీయుడు కొట్లాడుకోవడం చూశాడు, హెబ్రీయున్ని కాపాడే ప్రయత్నంలో ఐగుప్తీయుని చంపేశాడు. మరో కొట్లాటలో, అతడు ఇద్దరు హెబ్రీయులు కొట్టుకోవడం చూశాడు. అతడు కల్పించుకొనే ప్రయత్నం చేసినప్పుడు, వారు తమకి కూడా ఐగుప్తీయునికి చేసినట్టే చేస్తావా అని ప్రశ్నించారు. దాంతో మోషే భయంతో అక్కడి నుండి

పారిపోయి అరణ్యంలో 40 యేళ్ళు గడపవలసివచ్చింది. ఇప్పుడు వచ్చే ప్రశ్న ఏంటంటే, దేవుడే ఆ 40 యేళ్ళ పథకం వేశాడా? దీనికి జవాబు ఏంటంటే, "లేదు." అతడు చేసిన తప్పు వలన మోషే అరణ్యంలో ఉన్నాడు. మోషే దేవుని అసలైన ప్రణాళిక నుండి బయటపడ్డాడు. అతను తన స్వంత మార్గంలో పనులు చేయడానికి యత్నించాడు. అతనికి తాను విమోచకునిగా ఉండడానికి పిలువబడ్డాడనే వాస్తవం తెలుసు. కానీ దేవుని సమయం, విధానం కోసం వేచివుండే ఓర్పులేదు. అతడు తనంతటికి తానే పనులను చేసే ప్రయత్నం చేసి 40 యేళ్ళు అరణ్యంలో గడిపాడు (అపొస్తలుల కార్యములు 7:20-30). ఇక దేవుడు మోషేని చంపజూచిన వారు చనిపోయేవరకు వేచి ఉండవలసివచ్చింది (నిర్గమకాండము 2:15,23).

వారు స్వతంత్రించుకోవాలని వారిని కానానుదేశ పొలిమేర్లవరకు దేవుడు తెచ్చిన ఇశ్రాయేలీయులను చూడండి. ఇశ్రాయేలీయులు చేయవలసిందల్లా ఏంటంటే 12 మందిని అ భూమిని వేగుచూడడానికి పంపి దాన్ని స్వాధీనం చేసుకోవడానికి ప్రణాళికను సిద్ధం చేయడమే. వారిలో పది మంది అవిశ్వాసపు చెడు నివేదికతో తిరిగి వచ్చారు. వారు కానానులో ఉన్న ప్రజలకు భయపడి, వారు ఆ భూమిని స్వాధీనం చేసుకోబోతున్నారనే వాగ్దానం చేసిన దేవుణ్ణి నమ్మకుండా తిరిగి ఐగుప్తుకు వెళ్లడానికి ఇష్టపడ్డారు. వారి అవిశ్వాసానికి, సణుగుడుకి దేవుడు ఎలా స్పందించాడో చదవడానికి చాలా విచారంగా ఉంటుంది. *"...అమాలేకీయులును కనానీయులును ఆ లోయలో నివసించుచున్నారు. రేపు మీరు తిరిగి ఎఱ్ఱసముద్రపు మార్గముగా అరణ్యమునకు ప్రయాణమై పొండనెను"* (సంఖ్యాకాండము 14:25).

దేవుడు వారిని తిరిగి అరణ్యంలోకి వెళ్లమన్నాడు. వారు 40 యేళ్ళు అక్కడ ఉండడం వలన గాయపడ్డారు, వారిలో అపనమ్మకంతో ఉన్నవారు ఎవ్వరూ వాగ్దాన వాగ్దాన భూమిలో ప్రవేశించడానికి అనుమతించబడలేదు. మళ్ళీ, వారు ఈ 40 యేళ్ళు అరణ్యంలో ఉండే పథకం దేవుడిదేనా అని మనం ఆశ్చర్యపడవచ్చు. దానికి జవాబు మళ్ళీ, "లేదు." వారు అక్కడకి వెళ్లింది ఎందుకంటే దేవుడు ఇచ్చిన సూచనలకు భిన్నంగా వారు కొన్నిటిని ఎంచుకున్నారు. అయితే, ఆదరణకారకమైన విషయం ఏంటంటే దేవుడు వారితో ఎడతెగక

ఉండి—నడిపించి, కాపాడి, వారిని ఆదరించడం. వారికి జరిగినవాటిని బట్టి దేవుడు సంతోషంగా లేడన్నది వాస్తవం. దేవుడు వారికోసం కోరుకున్నది వారు స్వాధీనపరుచుకో గలిగిన కానాను దేశం. కానీ వారు చేసిన చెడు నిర్ణయాల వల్ల వారి కోసం దేవుని ప్రణాళికలో లేని స్థలంలో సుధీర్ఘ కాలం గడపాల్సి వచ్చింది. మన కోసం దేవుని వాస్తవ ప్రణాళికలో లేని వైపు వెళ్ళే విధంగా మనం నిర్ణయాలు చేసినప్పుడు, ప్రభువు తన దయలో మనతో ఉండి, మనకు కావాల్సినవి ఇచ్చి, మనం వింటుండగా మనకి బోధిస్తూ నడిపిస్తాడు. ఆయన తన మొదటి ప్రణాళికలు, ఉద్దేశాలవైపు తిరిగి నడిపిస్తాడు.

## 3) ఇతరులు చేసిన పనులు మనల్ని అటువంటి పరిస్థితులవైపు నెడతాయి

యోసేపు గురించి ఆలోచించండి. అతని అన్నలు అతనిమీద అసూయతో ఒక బానిసగా అమ్మివేశారు. యోసేపుకి తన తండ్రి ఇంటిలోని సుఖాలనుండి ఒక బానిసగా మారిపోవడం చాలా అకస్మాత్తుగా జరిగింది. యోసేపు వేటిగుండా వెళ్ళాడో ఊహించడం ఏమంత కష్టమైనది కాదు. అతడు తనని తాను కనుగొన్న విభిన్నమైన భాష సంస్కృతిని చూసి భయపడి ఉండాలి. అతడు వీటన్నిటిలో దేవుడు ఎక్కడ ఉన్నాడని దిగ్భ్రాంతి చెంది ఉంటాడు. అతడు నిజానికి తప్పుడు ఆరోపణలపై చెరసాలలో వేయబడినప్పుడు దేవుని జ్ఞానాన్ని అతడు ప్రశ్నించి ఉండవచ్చు. వేరొకరి పనులు యోసేపు యొక్క దురవస్థకు కారణమయ్యాయి (ఆదికాండము 37).

ఇశ్రాయేలు రాజుగా అభిషేకం పొందాడు కానీ సౌలుయొక్క తీవ్రమైన అసూయకు బలైన దావీదును గురించి ఆలోచించండి. తనను చంపడానికి చూసిన సౌలు నుంచి తనని తాను కాపాడుకోవడానికి దావీదు ఎప్పుడూ పారిపోతూ గుహల్లో దాకున్నాడు (1 సమూయేలు 22).

## 4) అపవాది చాలా తీవ్రమైన వ్యతిరేకతతో మన పైకి వస్తుంటాడు

దేవుడు మన జీవితాల్లో ఆయా సమయాలు కాలాలకు అనుగుణంగా పనిచేస్తుంటాడు. మనం గమనించదగిన ఒక ఆసక్తికరమైన సంగతి ఏంటంటే, ఇతర ఋతువులతో పోల్చినప్పుడు కొన్ని ప్రత్యేక ఋతువుల్లో

అపవాది కూడా చాలా గొప్పదైన తీవ్రతతో మనకి వ్యతిరేకంగా వస్తుంటాడు. మన జీవితంలో మనం శత్రువు నుండి కొన్ని ఋతువుల్లో తీవ్రమైన దాడుల్ని మరికొన్ని ఋతువుల్లో తక్కువగాను ఎదుర్కోవలసి రావచ్చు. అన్నిటిని చేసిన తర్వాత దుర్దినంలో ధైర్యంగా నిలబడాలని ఎఫెసీయులకు 6 ప్రోత్సహిస్తుంది. అపవాది దాడులు చాలా తీవ్రంగా ఉన్నప్పుడు, మనం "చెడు దినము"గా పిలువ దగిన వాటిగుండా వెళ్లివలసిన సమయాలు మన జీవితంలో ఉంటాయి.

**ఎఫెసీయులకు 6:13**
**అందుచేతను మీరు ఆపద్దినమందు వారిని ఎదిరించుటకును, సమస్తము నెరవేర్చినవారై నిలువబడుటకును శక్తిమంతులగునట్లు, దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి.**

**లూకా సువార్త 4:13**
**అపవాది ప్రతి శోధనను ముగించి, కొంతకాలము ఆయనను విడిచిపోయెను.**

మనం యేసు జీవితాన్ని గమనించినప్పుడు, ఆయన అరణ్యంలో ఉపవాసమున్నప్పుడు అది అపవాది తీవ్రంగా దాడిచేసిన కాలం. దాని తర్వాత యేసుని ఒంటరిగా విడిచిపెట్టిన సమయం వచ్చింది. శత్రువు ఆవిధంగా పని చేస్తుంటాడు. మనం కూడా అలానే కొన్ని ప్రత్యేక ఋతువుల్లో తీవ్రమైన దాడులగుండా, ఇతర సమయాల్లో అంత తీవ్రత లేనివాటి గుండా వెళ్లవలసి రావచ్చు.

యోబు దీనికి ఒక చక్కని ఉదాహరణ. యోబు గ్రంథంలో, దేవుడు అపవాదితో యోబు నీతిమంతుడని, దేవుడంటే భయపడేవాడని గొప్పగా చెప్పాడు. సాతాను దేవునితో యోబు దేవునికి నమ్మకంగా ఉండడానికి కేవలం దేవుడు అతన్ని సంతోషంతో, ఆరోగ్యంతో, సంపదతో దీవించడమే కారణం అన్నాడు. సాతాను యోబుకున్నవన్నీ తీసివేసి అతడు దేవుని దృష్టిలో ఇష్టుడుగా కొనసాగుతాడో లేదో గమనించమని దేవుణ్ణి సవాలు చేశాడు. అయితే దేవుడు యోబుకి ఉన్నదంతటినీ నాశనం చేయడానికి అపవాదికి కేవలం అనుమతి నిచ్చాడు. యోబుకి వ్యతిరేకంగా సాతానే వచ్చి అతని కుటుంబాన్ని, ఆరోగ్యాన్ని, భౌతిక ఆస్తుల్ని నాశనం చేశాడు. యోబు శ్రమలకి కారణం దేవుడు కాదు సాతానే. కొంతమంది దేవుడే కారణం అనుకుంటారు, కానీ అది వాస్తవం

కాదు.

మనం యోబు పుస్తకాన్ని చదువుతుండగా, "కొనిపోయెను" చేసింది దేవుడు కాదు అపవాదేనని మనకి తెలుస్తుంది. కానీ ఆ సమయంలో, యోబుకి ఆత్మలోకంలో నిజానికి ఏం జరుగుతుందో తెలుసుకోగల ఆధ్యాత్మిక అవగాహన లేదు. అందుకే అతడు *"యెహోవా ఇచ్చెను యెహోవా తీసుకొనిపోయెను"* (యోబు 1:21) అని అన్నాడు. యోబు తెలియక అలా అన్నాడు. ఎందుకంటే అతనికి అపవాదే ఈ నాశనం కలిగిస్తున్నాడని తెలియదు. అతడు తెలివిలేకుండా దేవుణ్ణి నిందిస్తున్నాడని తీర్పు తీర్చలేం. యోబు 1:21,22ని ఆ అధ్యాయం మొదటి నుండి చెప్పబడినదాని వెలుగులో అర్థం చేసుకోవాలి. ఈ రోజున మనకున్న పూర్తి వివరాలు యోబుకు లేవు. యోబు గ్రంథం బైబిల్లోని అతి పురాతన పుస్తకం. ఇది మానవునికి మోషే ధర్మశాస్త్రం ఇవ్వబడినదానికంటే ముందే వ్రాయబడింది. అది స్పష్టంగా యోబు శ్రమలను సహించిన తర్వాత వ్రాయబడి ఉంటుంది. యోబు పుస్తకాన్ని వ్రాసిన వ్యక్తి (యోబు, మోషే లేదా ఇంకెవరైనా), ఈ పుస్తకాన్ని వ్రాసినప్పుడు, పరలోకంలో ఏమి జరిగి ఉంటుందో దాని గురించిన ప్రత్యక్షతను, ఈ సంఘటన జరిగిన తర్వాత పొందినట్లు స్పష్టంగా తెలుస్తుంది. యోబుకి ఈ అవగాహన సాతాను అతనికి వ్యతిరేకమైన పనులు చేసినప్పుడు ఉండి ఉండకపోవచ్చు. ఇది యోబు యొక్క నీతివంతమైన జీవితాన్ని, నిజాయితీని, లేక దేవునిపట్ల అతని అంకితభావాన్ని ఏవిధంగాను కించపరిచినట్లు కాదు. అయితే ఈ రోజున, దేవుని సంగతుల గురించి తెలియనట్టు నటించడం కుదరదు. ఎందుకంటే దేవుని వాక్యాన్ని మనం పూర్తిగా కలిగి ఉన్నాం. కాబట్టి అలాంటి మాటలు చెప్పకూడదు. యోబు గురించిన అద్భుతమైన సంగతి ఏంటంటే అతడు తన హృదయాన్ని దేవుని పట్ల చేదు కానివ్వలేదు. వాస్తవానికి దేవునిపట్ల అతని అంకితభావం స్థిరమైనది (యోబు 13:15). దేవుడు ఒక మంచి ముగింపును ఇస్తాడనే భరోసాతో, మనం యోబు యొక్క ప్రసన్నతతో కూడిన సహనాన్ని అనుకరించడానికి పిలువబడ్డాం (యాకోబు 5:11). యోబు పుస్తకం చివర్లో, యెహోవా యోబుకు అతడు పూర్వము కలిగిన దానికంటె రెండంతలు అధికముగా దయచేసెను! యెహోవా తీసివేసేయడం అనేది, సొలు

జీవితంలో గమనించినట్టు మనం తెగించి పాపంలో నడిచినప్పుడు మాత్రమే జరుగుతుంది. దేవుడు సౌలుకి రాజ్యాన్ని ఇచ్చాడు. అతడు దేవునికి అవిధేయుడయ్యాడు. కాబట్టి, సమూయేలు వచ్చి దేవుడు రాజ్యాన్ని తీసివేసి వేరే వ్యక్తికి ఇస్తాడని చెప్పాడు (1 సమూయేలు 15:22-28). దేవుడు ఎవరివద్దనుంచి దేనినీ నిరంకుశంగా తీసివేయడని తెలుసుకోవాలి. వాస్తవానికి, యాకోబు 1:5లో స్పష్టంగా ఉన్నట్టు దేవుడు ఉదారంగా ఇచ్చే స్వభావం ఉన్న "దయచేసే" దేవుడు.

# 4

# రాత్రి ఎందుకు వస్తుంది?

నా జీవితం గురించి నేను ఆలోచించినప్పుడు, నా జీవితంలో నిజంగా "రాత్రి వేళలుగా" చెప్పుకోదగిన సమయాలు ఉన్నాయి. జనవరి 1993 నుండి సెప్టెంబర్ 1996 మధ్య కాలంలో, నేను అమెరికాలో ఉన్నప్పుడు, అది ఒక తీవ్రమైన పోరాట సమయం. ఈ మధ్య కాలంలో, డిసెంబర్ 2003 నుండి జనవరి 2004 మధ్యలో నా వ్యాపారం కష్టకాలం గుండా వెళ్లినప్పుడు కూడా అటువంటి పరిస్థితే వచ్చింది. నేను నా రాత్రివేళ గుండా వెళ్ళాను. నేను వెనక్కి తిరిగి వీటి మీద ధ్యానించినప్పుడు, దేవుడు ఎందుకోసం నా జీవితంలో రాత్రి వేళల్ని అనుమతించాడో అర్థం చేసుకోవడం మొదలుపెట్టాను.

## బోధించడానికి, తర్ఫీదు పొందడానికి సమయం

**కీర్తనల గ్రంథము 16:7**
**నాకు ఆలోచనకర్తయైన యెహోవాను స్తుతించెదను,**
**రాత్రిగడియలలో నా అంతరింద్రియము నాకు బోధించుచున్నది.**

మనం కఠినమైన సమయాలగుండా—అంటే రాత్రి వేళలగుండా వెళ్తున్నప్పుడు జీవితపు విలువైన పాఠాలు కొన్ని నేర్చుకుంటాం. మనం కఠిన పరిస్థితుల్లో ఉన్నప్పుడల్లా దేవుడు అద్భుతంగా జోక్యం చేసుకోడు. మనం కొన్ని పాఠాలు నేర్చుకోవడానికి ఆయన ఇష్టపడతాడు. మనం తిరిగి అటువంటి పరిస్థితుల్లోకి వెళ్లకుండా ఉండాలని ఆయన కోరుకుంటాడు. ఏదైతే మనం నేర్చుకోవలసి వుందో ఉందో దాన్ని నేర్చుకోవడం, తెలివిగా ఉండటం మన మీదే ఆధారపడి ఉంది. మనలో కొంతమంది మనల్ని మనమే అటువంటి పరిస్థితుల్లో తరచూ పెట్టుకొని దేవుడు మన పక్షంగా ఎందుకు ఏమీ చేయడం లేదని ఆందోళన చెందుతుంటాం. మనం నేర్చుకోవలసినవి నిజంగా నేర్చుకొనేవరకు, బహుశా దేవుడు ఈ పరిస్థితులగుండా తరచూ వెళ్లడానికి అనుమతిస్తుండ వచ్చు. మనం ఏ పాఠాలనైతే నేర్చుకోవాలని

దేవుడు చూస్తున్నాడో వాటిని నేర్చుకొనేవరకు, మనం "పట్టభద్రులం" అవ్వలేం, తర్వాత జీవిత ఋతువులోకి వెళ్లనూలేం.

మనం చేసిన తప్పులనుండి నేర్చుకొని తగిన రీతిగా మారడానికి ఇది తగిన సమయం. మనం తప్పులు చేయడానికి అనుమతించబడడం సబబే కానీ వాటిని తిరిగి చేయకుండా ఉండే తెలివికూడా ఉండాలి. ఒక తప్పు జరిగినప్పుడు, దానినుండి మనం నేర్చుకోవాలి, తగిన జాగ్రత్తలు తీసుకొని దాన్ని తిరిగి చేయకుండా ఉండడానికి ప్రయత్నించండి. మనం మన జీవితంలో ఒక చీకటికాలంలోకి ప్రవేశించినప్పుడు, నిరాశపడొద్దు. ఇది ఎందుకు జరిగిందని దేవుణ్ణి ప్రశ్నించడం మొదలుపెట్టొద్దు. దాని బదులు, ఈ కఠిన పరిస్థితులనుండి ఎటువంటి విలువైన పాఠాలు నేర్చుకోవచ్చో కనుగొనే ప్రయత్నం చేయాలి. జీవితంలో అటువంటి పరిస్థితులనే తర్వాత ఎదుర్కొన్నప్పుడు మనం విజేతలుగా బయటికి వస్తాం.

మనం నేర్చుకొనే కొన్ని ఆత్మీయ మెళకువలు రాత్రి ఋతువుల్లో చెప్పబడతాయి. యేసు *"చీకటిలో నేను మీతో చెప్పునది మీరు వెలుగులో చెప్పుడి, చెవిలో మీకు చెప్పబడినది మేడల మీద ప్రకటించుడి"* అని చెప్పాడు (మత్తయి సువార్త 10:27). మనం మేడల మీద నిలబడి చాటించడానికి ముందు, ఆయన మెల్లని మాటల్ని వినడానికి సమయాన్ని ఇవ్వాలి. చాలాసార్లు జీవితపు చీకటి ఋతువుల్లోనే విలువైన పాఠాలను నేర్చుకుంటాం. ఈ క్రింది వచనాలు రాత్రుల గురించినవే అయినప్పటికీ, దేవుడు మన జీవితపు చీకటి ఋతువుల్లో మనతో మాట్లాడతాడు అనేది నిజమే.

**యోబు 35:10,11**
**అయితే -రాత్రియందు కీర్తనలు పాడుటకు ప్రేరేపించుచు... నన్ను సృజించిన దేవుడు ఎక్కడ నున్నాడని అనుకొను వారెవరును లేరు.**

మన జీవితంలో మనం పాడే చాలా పాటలు జీవితపు రాత్రి ఋతువుల్లో పుట్టినవే.

## వ్యక్తిత్వం అభివృద్ధి చెందే సమయం

జీవితంలోని రాత్రి కాలాలు మన వ్యక్తిత్వం అభివృద్ధి చెందే సమయం.

ఇది దేవుడు మనలను శుద్ధి చేసి పరిణతి చెందేలా చేసే సమయం.

**కీర్తనల గ్రంథము 17:3**
**రాత్రివేళ నీవు నన్ను దర్శించి నా హృదయమును పరిశీలించితివి, నన్ను పరిశోధించితివి, నీకు ఏ దురాలోచనయు కానరాలేదు, నోటమాట చేత నేను అతిక్రమింపను.**

**యోబు 23:10**
**నేను నడచు మార్గము ఆయనకు తెలియును. ఆయన నన్ను శోధించిన తరువాత నేను సువర్ణమువలె కనబడుదును.**

ఈ వచనాలు నాకు చాలా గొప్ప ప్రోత్సాహపు వనరులు. "*నేను నడచు మార్గము ఆయనకు తెలియును*" అనేది మనల్ని తప్పక ప్రోత్సహించాలి. వ్యక్తిత్వం ఎలా అభివృద్ధి చెందుతుంది? కేవలం బైబిల్ సదస్సులకు వెళ్ళడం చేత అది జరుగదు! శ్రమ ఓర్పుని, ఓర్పు వ్యక్తిత్వాన్ని కలిగిస్తాయని బైబిల్ బోధిస్తుంది. "*అంతే కాదు; శ్రమ ఓర్పును, ఓర్పు పరీక్షను, పరీక్ష నిరీక్షణను కలుగజేయునని ఎరిగి శ్రమల యందును అతిశయ పడుదము*" (రోమీయులకు 5:3,4) మనం ఏదో ఒక శ్రమ గుండా వెళ్ళి కొంత ఓర్చుకోవడాన్ని పెంచుకోకపోతే, మనం బలమైన వ్యక్తిత్వాన్ని సంపాదించలేం.

మనం రాత్రి ఋతువుల గుండా వెళ్తుండగా దేవుడు మన జీవితంలోని బలహీనమైన వాటిని బలమైన వాటిగా తయారుచేస్తాడు. దేవుడు జీవితపు చీకటి ఋతువుల్లో మన ప్రతికూలతలను అనుకూలమైన వాటిగా మారుస్తాడు.

## బలాన్ని పెంచుకునే సమయం

మనం సాధారణంగా చీకటి ఋతువుల్లోనే దేవుని వద్దనుండి బలాన్ని పొందుకుంటాం.దావీదు గొర్రెలను మేపుతూ అజ్ఞాతంలో నివసించాడు. దావీదు గొర్రెల్ని కాస్తున్నప్పుడు దేవుడు సింహాన్ని మరియు ఎలుగుబంటిని చంపే శక్తిని ఇచ్చాడు (1 సమూయేలు 17:34-37). ఆ మసకబారిన వేళలో, దావీదు జీవిత రాత్రి వేళలోనే, గొల్యాతుని ఎదుర్కోగల ధైర్యాన్ని దేవుని వద్దనుండి పొందాడు. మనం వెళ్లడానికి దేవుడు అనుమతించిన రాత్రి కాలాల్లోని అనుభవాలు మనల్ని కట్టి,

సిద్ధపరిచి, ఆయన మన కోసం సిద్ధం చేసిన వాటికోసం సమాయత్తం చేస్తాయి. ఒకవేళ దావీదు గొర్రెల్ని కాసే పనిని ద్వేషించి ఉంటే, అతడు బహుశా సింహాన్ని మరియు ఎలుగుబంటిని ఎదుర్కొనేవాడు కాదు, వాటిని జయించే అవకాశం వచ్చేదీ కాదు. దేవుడు అటువంటి సమయాల్లోనే మనల్ని శక్తిమంతుల్ని చేస్తాడు. ఒక మహా యోధునిగా అవ్వడానికి కొన్ని యుద్ధాలు చెయ్యడం ఒక్కటే మార్గం. మనం కొన్ని యుద్ధాలు చేయడానికి సంశయిస్తే దేవుని కోసం మహా యోధులం అవ్వలేం. మనం "దేవా, అపవాదిని నా దగ్గరికి రానివ్వకు" అంటూ, దేవుని కోసం యోధుడిని అవుతానని చెప్పకూడదు. దేవుని సైన్యంలో ప్రభావితంగా పనిచేయాలంటే చేతిలో కొంత అనుభవం ఉండాలి. యుద్ధం లేకుండా విజయాన్ని ఎలా అనుభవించగలం? పోరాటం లేకుండా బలం ఎలా ఉంటుంది? పరీక్షింపబడకుండా సాక్ష్యం ఎలా వస్తుంది? యుద్ధాలు చేయడానికి ఇష్టపడదాం, తద్వారా వాటిగుండా విజయవంతంగా వెళ్ళిన తర్వాత, మనం నిలబడి సాక్ష్యం చెప్పవచ్చు.

## పునాదిని వేసే సమయం

**మార్కు సువార్త 4:30-32**

**30మరియు ఆయన ఇట్లనెను –దేవుని రాజ్యమును ఎట్లు పోల్చెదము? ఏ ఉపమానముతో దానిని ఉపమించెదము? అది ఆవగింజను పోలియున్నది.**
**31ఆవగింజ భూమిలో విత్తబడినప్పుడు భూమి మీదనున్న విత్తనములన్నిటి కంటె చిన్నదే గాని**
**32విత్తబడిన తరువాత అది మొలిచి యెదిగి కూర మొక్కలన్నికంటె పెద్దదై గొప్పకొమ్మలు వేయును గనుక ఆకాశపక్షులు దాని నీడను నివసింప గలవనెను.**

విత్తనం భూమిలో ఉన్నప్పుడు మొలకెత్తడం మొదలౌతుంది. గమనించే వారికి కనబడనప్పటికీ, కొన్ని మార్పులు జరుగుతాయి. మన జీవితంలో ఏమీ జరుగుతున్నట్టు కనబడని రాత్రివేళను, మొలకెత్తే సమయంతో పోల్చవచ్చు. నిద్రావస్థ సమయం తర్వాత, విత్తనం పైతొడుగు విడిపోయి, వేరు మొదలౌతుంది మరియు మొలక పైకి వస్తుంది. జెకర్యా 4:10 మొదటి భాగం *"కార్యములు అల్పములైయున్న కాలమును తృణీకరించిన వాడెవడు?"* అని అంటుంది. మనం చిన్ని ఆరంభాల దినాన్ని తృణీకరించకూడదు. నేను వెనక్కి చూస్తే, ఈ సంఘం మా నాన్నగారి లివింగ్ రూంలో కేవలం ఎనిమిది మందితో, 18 ఫిబ్రవరి

2001లో మొదలైనట్టు గుర్తుంది. ఇప్పుడున్నట్టు ఒక ఆడిటోరియం నిండా చాలామంది ప్రజలతో నిండి ఉంటుందని ఏ మాత్రం అనుకోలేదు! దేవుని రాజ్యంలో, గొప్పవాటికి సాధారణంగా చిన్న ఆరంభాలు ఉంటాయి. అయితే, మనం అస్పష్టత నుంచి స్పష్టతలోకి అడుగుపెట్టే ముందు, మొలకెత్తే సమయంగుండా, అలానే పునాదిని వేసే సమయం గుండా వెళ్లడానికి అవసరమైన ఓర్పు ఉండాలి.

# 5

# అంతా చీకటిమయంగా ఉన్నప్పుడు దేవుడు ఎక్కడ ఉన్నాడు?

**కీర్తనల గ్రంథము 121:4**
**ఇశ్రాయేలును కాపాడువాడు కునుకడు నిద్రపోడు.**

**కీర్తనల గ్రంథము 74:16**
**పగలు నీదే, రాత్రి నీదే. సూర్యచంద్రులను నీవే నిర్మించితివి.**

**దానియేలు 2:22**
**ఆయన మరుగుమాటలను మర్మములను బయలుపరచును, అంధకారములోని సంగతులు ఆయనకు తెలియును. వెలుగుయొక్క నివాస స్థలము ఆయన యొద్దనున్నది.**

**కీర్తనల గ్రంథము 46:1-3**
**1దేవుడు మనకు ఆశ్రయమును దుర్గమునై యున్నాడు. ఆపత్కాలములో ఆయన నమ్ముకొనదగిన సహాయకుడు**
**2కావున భూమి మార్పునొందినను నడి సముద్రములలో పర్వతములు మునిగినను,**
**3వాటి జలములు ఘోషించుచు నురుగు కట్టినను ఆ పొంగునకు పర్వతములు కదలినను మనము భయపడము.,**

**రోమీయులకు 8:35**
**క్రీస్తు ప్రేమ నుండి మనలను ఎడబాపు వాడెవడు? శ్రమయైనను బాధయైనను హింసయైనను కరవైనను వస్త్రహీనత యైనను ఉపద్రవమైనను ఖడ్గమైనను మనలను ఎడబాపునా?**

జీవితపు రాత్రి వేళల్లో, దేవుడు మిలియన్ల మైళ్ళ దూరంలో ఉన్నట్టు అనిపిస్తుంది. మన మనసులు "నాకు ఎంతో అవసరమైన సమయంలో దేవుడు ఎక్కడ ఉన్నాడు?" అని సాధారణంగా ప్రశ్నిస్తాయి. దేవుని వాక్యం మాత్రమే మన ఆధారం. ఆయన కునుకడు నిద్రపోడు

అని దేవుని వాక్యం మనకు వాగ్దానం చేసింది. దేవుడు నీ జీవితంలో పనిచేయడం నుండి విరామం తీసుకోవడంలేదు! దేవుడు ఇంకా పని చేస్తూనే ఉన్నాడు. ప్రభువుకి "రాత్రి", "పగలు" ఒకటే. ఆయన ఆ రెండూ చేశాడు. నీకు అసలు ఏమి జరుగుతుందో తెలియనప్పటికీ, నీ రాత్రి సమయం నుండి ఎలా బయటపడాలో తెలియనప్పటికీ, నెమ్మదిగా ఉండొచ్చు ఎందుకంటే చీకటిలో ఏముందో ఆయనకి తెలుసు. ఆయన వద్ద వెలుగు ఉంది. ఆయనకి బయటికి మార్గం తెలుసు! దేవుడు *"శ్రమలో నమ్మదగిన సహాయకుడు"* (కీర్తనల గ్రంథము 46:1), అంటే నువ్వు నీ కఠినమైన పరిస్థితిలో ఉన్నప్పుడు ఆయన నీతో ఉంటాడు. ఆయన అక్కడే ఉంటాడు. దేవునికి నీమీద ఉన్న ప్రేమనుండి ఏ పరిస్థితి నిన్ను వేరు చేయలేదు (రోమీయులకు 8:35). ఆయన ప్రేమ నీ పట్ల ఆయన తన ఏకైక కుమారుని నీకోసం మరణించడానికి అప్పగించిన దినమున ఉన్నట్టుగానే బలంగా, నిజంగా, తీవ్రంగా ఉంది. ఆయన ఈ రోజున కూడా నిన్ను తక్కువగా ప్రేమించడంలేదు.

# 6

# మధ్యరాత్రివేళ మనం ఏం చెయ్యాలి?

మనం జీవితపు రాత్రి వేళల్లో వెళ్తుండగా మనం చేయగలిగినవి కొన్ని ఉన్నాయి.

## మన హృదయాలు ప్రభువుకు అంకితం చేద్దాం

యోబు ఈ శక్తివంతమైన మాట అన్నాడు: *"ఇదిగో ఆయన నన్ను చంపినను, నేను ఆయన కొరకు కనిపెట్టు చున్నాను"* (యోబు 13:15). మనం దేవునిపట్ల ఇటువంటి తీవ్రమైన సమర్పణతో ఉండాలి. యోబుకి తనకు జరుగుతున్న వాటి "ఎందుకు" "ఎప్పుడు"లు అర్థం కానప్పటికీ, అతనికి *"నేను నడచు మార్గము ఆయనకు తెలియును; ఆయన నన్ను శోధించిన తర్వాత నేను సువర్ణమువలె కనబడుదును"* (యోబు 23:10) అని చెప్పగల బలం ఉంది. నీకు ఏదీ అర్థం కానప్పటికీ, ప్రభువుకి నమ్మకంగా ఉండు! నీ హృదయాన్ని ఆయనకి అంకితమై ఉండనివ్వు. ఏది ఏమైనా ఆయన్ని ప్రేమిస్తూ ఉండు. మన జీవిత ఋతువులు మారవచ్చుగాని దేవుడు ఎన్నటికీ మారడు. కాబట్టి దేవునికి అంకితమై ఉందాం.

## ఆయన స్తుతుల్ని మన పెదవులమీద ఉండనిద్దాం

మనం కష్టకాలం గుండా వెళ్తున్నప్పటికీ, దిగులు ముఖాలతో కనబడవద్దు. మనం ఆయన్ని స్తుతించాలని అనిపించినా అనిపించకపోయినా, ఆయన మన స్తుతులకు అర్హుడు, దేవుడు సింహాసనాసీనుడై ఉన్నాడు. హబక్కూకు 3:17,18 *"అంజూరపు చెట్లు పూయకుండినను, ద్రాక్ష చెట్లు ఫలింపక పోయినను, ఒలీవ చెట్లు కాపు లేక యుండినను, చేనిలోని పైరు పంటకు రాకపోయినను, గొర్రెలు దొడ్డిలో లేకపోయినను, సాలలో పశువులు లేకపోయినను, నేను యెహోవా యందు ఆనందించెదను. నా రక్షణ కర్తయైన దేవుని*

*యందు నేను సంతోషించెదను"* అని చెప్తుంది. అదే మనం చేయవలసిన అంతిమ తీర్మానం! ఆంగ్లంలో "సంతోషము"ని j-o-y అని పలకాలి. అప్పుడు మనకి ఈ క్రింది నానుడి అలవాటౌతుంది:

"J" అనే అక్షరం "Jesus" "యేసు",

"Y" అనే అక్షరం "You" "నువ్వు",

మధ్యలో ఉన్న "O" అనే అక్షరం, "nothing" (శూన్యం)ని సూచిస్తుంది.

సంతోషం అనేది నీ పరిస్థితుల మీద కాకుండా యేసుకు నీకు మధ్య ఉన్న సంబంధం మీద ఆధారపడి ఉండాలి. సంతోషమనేది, ఒకవేళ మన రక్షకునితో సంబంధం తప్ప ఏమీ లేకపోయినా, మన జీవితంలో ఒక వాస్తవమవ్వాలి.

*"నేనెల్లప్పుడు యెహోవాను సన్నుతించెదను, నిత్యము ఆయన కీర్తి నా నోట నుండును"* (కీర్తనల గ్రంథము 34:1). మనం కేవలం మంచి సమయాల గుండా వెళ్ళినప్పుడే కాదు గానీ అన్నివేళలా ప్రభువుని స్తుతించాలి. మనం కష్టకాలం గుండా వెళ్తున్నప్పుడు కూడా దేవుని మహిమపరచాలి. అత్యంత కఠిన పరిస్థితుల గుండా వెళ్ళినప్పుడే మనం మరింతగా దేవుని మహిమపరుస్తామనే తీర్మానాన్ని చేద్దాం.

## నేర్చుకున్నదాని ప్రకారం బ్రతుకుదాం

మనం అసలు ఎవరం, మనం దేనిని గట్టిగా నమ్ముతున్నాం, మనం నిజంగా ఏమై ఉన్నాం అనే కఠినమైన పరీక్ష కనపడేది మంచి ఋతువుల్లో కాదు గానీ జీవితపు కష్టమైన కఠినమైన ఋతువుల్లోనే కనబడుతుంది. మనం దేనితో నిజంగా చేయబడ్డామో అగ్ని పరీక్షిస్తుంది. అంతా బాగున్నప్పుడు "హల్లెలుయ" అని "ప్రైజ్ ద లార్డ్" అని చెప్పడం ఏమంత కష్టంకాదు. మనం కఠినమైన పరిస్థితిలో ఉన్నప్పుడు మనం ఏ మాటలని చెప్తామో చూడడం ఆసక్తికరంగా ఉంటుంది. యాకోబు 1:22 చెప్పినట్టు కేవలం వాక్యాన్ని వినేవారివలె కాక చేసేవారివలె ఉందాం.

మనం నేర్చుకున్నవాటి ప్రకారం జీవించడానికి ఇక్కడ కొన్ని ఆచరించగల సలహాలను చూద్దాం.

## మన విశ్వాసాన్ని, ఒప్పుకోలుని గట్టిగా పట్టుకోవాలి

**హెబ్రీయులకు 10:23**
**వాగ్దానము చేసినవాడు నమ్మదగినవాడు గనుక మన నిరీక్షణ విషయమై మన మొప్పుకొనినది నిశ్చలముగా పట్టుకొందము.**

గట్టిగా పట్టుకోండి! ఆయన నమ్మదగిన వాడు! నేను అమెరికాకు వెళ్లడానికి ముందు, ఇండియాలో ఉన్న వారికి విశ్వాసం, దేవుని మంచితనం, స్వస్థపరచడానికి ఆయన సంసిద్ధత మరియు సామర్థ్యం గురించి బోధించాను. నేను విశ్వాసంతో ప్రజలకి పరిచర్య చేశాను. నేను అమెరికా చేరుకున్న వెనువెంటనే, నేను ఊహించుకున్నట్టు అది "పాలు తేనెలు ప్రవహించే" భూమి కాదని తెలుసుకున్నాను! బదులుగా, నా జీవితంలోనే అతి గాఢాంధకారమైన ఒక చీకటి కాలంలోకి ప్రవేశించాను. నాకు కొనుక్కొని తినడానికి డబ్బులు లేని సమయాలు కూడా ఉన్నాయి. అయినప్పటికీ, ఆ జీవిత సమయంలో, నా దైవిక అవగాహనను నా పరిస్థితికి తగ్గట్టుగా మార్చుకోలేదు. నిజానికి, ఆ సమయంలో దేవుని వాక్యాన్ని మరింత హత్తుకున్నాను. యెహోవాయే నా కాపరియని, నాకు లేమి కలుగదు (కీర్తనల గ్రంథము 23:1) అని ఇంకా నమ్మాను. *"దేవుడు క్రీస్తు యేసునందు తన మహిమలో నా ప్రతి అవసరాన్ని తీరుస్తాడని"* (ఫిలిప్పీయులకు 4:19) మరింత నమ్మాను. నేను చేసేది వర్ధిల్లుతుందని నమ్మడానికే ఇంకా ఎంచుకున్నాను. నా పరిస్థితులు బాగుండకపోవచ్చు. కానీ లేఖనాలు సత్యమైనవి. కాబట్టి, నేను దేవుని వాక్యాన్ని హత్తుకొని, "నేను ఇది దేవుని వాక్యమని నమ్ముతున్నాను, ఇది తప్పక నెరవేరుతుంది" అని చెప్పుకున్నాను.

నేను దేవుని వాక్యాన్ని నమ్మడం కొనసాగిస్తుండగా, నా జీవితంలో సంగతులు జరగడం మొదలవ్వడం చూశాను, దేవుడు నన్ను క్రమంగా లేవనెత్తాడు. నా జీవితంలో ఏమీ లేని సమయంలో కూడా, నేను ఇండియాకి తిరిగి వచ్చి దేశాలను ప్రభావితం చేసే బలమైన సంఘాలను లేవనెత్తుతానని కలలుగన్నాను. మార్పును తెచ్చింది దేవుని వాక్యం ఒక్కటే. కాబట్టి, ఈ రోజున ఎవరైనా "విశ్వాసం" గురించి అనుమానాలను లేవనెత్తి, "దేవునిలో విశ్వాసం" నిజంగా పని

చేస్తుందా అని ప్రశ్నిస్తే "తప్పకుండా" అని జవాబు చెప్తాను. నేను నా జీవితంలో ఈ నియమాలకు అనుగుణంగా జీవించాను. అవి నిజమని నిరూపణ అయ్యింది. ఈ నియమాలను నేనేదో సిద్ధాంతాలుగా బైబిల్ కళాశాలలోనో లేదా ఒక పుస్తకంలో చదివో నేర్చుకున్నవి కావు. వాటిని నా జీవితంలో ఆచరించాను. ఎవరైనా నన్ను నువ్వెందుకు "సంపద" గురించి బోధిస్తున్నావని ప్రశ్నించినా, వేరే విధంగా ఒప్పించడానికి ప్రయత్నించినా, నేను ఒప్పకోను. నేను "వనరుల" విషయంలో దేవుని నమ్మకత్వాన్ని ఆయన వాక్యంలో చూశాను. ఆయన వాక్యము సత్యము. నువ్వు రాత్రి వేళ అనే ఋతువుగుండా వెళ్తుండగా ఏం చేయాలంటే—నీ విశ్వాసపు ఒప్పకోలుని అంటిపెట్టుకొని ఉండాలి.

## విశ్వాస సంబంధమైన మంచి పోరాటం పోరాడు

**1 తిమోతికి 6:12**

**విశ్వాస సంబంధమైన మంచి పోరాటము పోరాడుము, నిత్యజీవమును చేపట్టుము. దాని పొందుటకు నీవు పిలువబడి అనేక సాక్షుల యెదుట మంచి ఒప్పుకోలు ఒప్పుకొంటివి.**

విశ్వాసపు నడక "పోరాటంగా" పిలువబడింది. మనకి *"విశ్వాస సంబంధమైన మంచి పోరాటం"* పోరాడాలని చెప్పబడింది. మనం గనుక పోరాటంలో ఉంటే, మనం ఎదుర్కోవలసిన శత్రువులు ఉంటారు. మనం మంచి పోరాటంలో అంటే—పోరాడదగిన పోరాటంలో ఉన్నాం. కాబట్టి పోరాటం మధ్యలో విడిచిపెట్టొద్దు—యుద్ధం తీవ్రంగా ఉన్నా. మంచి విశ్వాస పోరాటాన్ని పోరాడుతూ ఉండండి.

## మన హృదయాన్ని కాపాడుకోవాలి

మన హృదయంలో ద్వేషం రాకుండా కాపాడుకోవాలి. ఇటువంటి సమయాల్లోనే మనం దేవునికి, ఇతరులకి వ్యతిరేకంగా ద్వేషాన్ని పెంచుకుంటాం. మనకి దేవుని మీద, మన పాస్టర్ మీద, పొరుగువారి మీద, ఆఖరికి మనమీద మనకే కోపం రావొచ్చు. మనం అసూయను పెంచుకుంటాం. మనం గనుక లేఖనాల్లోని హెచ్చరికను లెక్కచేయకుండా, మనల్ని జయించడానికి ద్వేషానికి అనుమతినిస్తే, మనమే ఎక్కువ ప్రభావితమౌతాం. *"నీ హృదయము లోనుండి జీవధారలు*

*బయలుదేరును, కాబట్టి అన్నిటికంటే ముఖ్యముగా నీ హృదయమును భద్రముగా కాపాడుకొనుము"* (సామెతలు 4:23). మన హృదయాల్లో ఉన్నదాని మీద మన జీవితాలు ఆధారపడి ఉన్నాయి కాబట్టి మన హృదయాలను కాపాడుకోవాలి. ఈ విషయంలో యోసేపు ఒక గొప్ప ఉదాహరణ. యోసేపు ఐగుప్తుకు ఒక బానిసగా తన అన్నలచేత అమ్మివేయబడ్డాడు. వారి తండ్రి మరణం తర్వాత, అతని అన్నలు వాళ్ళు వారు మునుపు చేసిన పనికి యోసేపు ప్రతిస్పందన ఎలా ఉంటుందోనని భయపడ్డారు. కాని కానీ యోసేపు వారిని పూర్తిగా క్షమించాడు. అతని అన్నలపట్ల అతనికి విరోధభావం లేదు ఎందుకంటే అతడు విశాల చిత్రాన్ని చూడగలిగాడు.

**ఆదికాండము 50:19,20**
**[19]యోసేపు -భయపడకుడి, నేను దేవుని స్థానమందున్నానా?**
**[20]మీరు నాకు కీడుచేయ నుద్దేశించితిరి గాని నేటిదినమున జరుగుచున్నట్లు, అనగా బహు ప్రజలను బ్రదికించునట్లుగా అది మేలుకే దేవుడు ఉద్దేశించెను.**

## సహనాన్ని పెంచుకోవాలి

**కీర్తనల గ్రంథము 40:1-3**
**[1]యెహోవా కొరకు నేను సహనముతో కనిపెట్టుకొంటిని. ఆయన నాకు చెవియొగ్గి నా మొఱ్ఱ ఆలకించెను.**
**[2]నాశనకరమైన గుంటలో నుండియు జిగటగల దొంగ ఊబిలో నుండియు ఆయన నన్ను పైకెత్తెను. నా పాదములు బండ మీద నిలిపి నా అడుగులు స్థిరపరచెను.**
**[3]తనకు స్తోత్రరూపమగు క్రొత్తగీతమును మన దేవుడు నా నోట నుంచెను. అనేకులు దాని చూచి భయభక్తులు గలిగి యెహోవా యందు నమ్మిక యుంచెదరు.**

జీవన పోరాటాల గుండా వెళ్తుండగా సహనాన్ని అలవరచుకోవాలి. నేను ఒక కఠినమైన సమయంగుండా వెళ్తుండగా, కీర్తనల గ్రంథము 40:1-3 నాకు అవసరమైన బలాన్ని మరియు ప్రోత్సాహాన్ని ఇచ్చింది. నేను "గుంట"లో నుండి బయటికి వస్తానని నాకు తెలుసు. ఎప్పుడో నాకు తెలియదుగాని, దేవుడు నన్ను పైకి లేవనెత్తుతాడని నాకు తెలుసు. నేను నా చీకటి ఋతువుల గుండా వెళ్తుండగా, ఆ సమయంలో ఏమీ లేకపోయినా, దేవుడు నన్ను ఏమి చేయాలని కోరుకుంటున్నాడో, నేను ఏం అవ్వాలని ఆయన కోరుకుంటున్నాడోనని తలంచిన సమయాలు ఉన్నాయి. నా ముందు ఉంచబడిన ఆనందం నాకు తెలుసు గనుక

కఠిన పరిస్థితులను నేను ఓర్చుకున్నాను.

**యాకోబు 5:10,11**

**[10]నా సహోదరులారా, ప్రభువు నామమున బోధించిన ప్రవక్తలను, శ్రమానుభవమునకును ఓపికకును మాదిరిగా పెట్టుకొనుడి.**

**[11]సహించిన వారిని ధన్యులనుకొను చున్నాము గదా? మీరు యోబు యొక్క సహనమును గూర్చి వింటిరి. ఆయన ఎంతో జాలియు కనికరమును గలవాడని మీరు తెలిసికొని యున్నారు.**

**హెబ్రీయులకు 12:2**

**ఆవరించి యున్నందున మనము కూడ ప్రతిభారమును, సుళువుగా చిక్కులబెట్టు పాపమును విడిచిపెట్టి, విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించు వాడునైన యేసువైపు చూచుచు, మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము. ఆయన తనయెదుట ఉంచబడిన ఆనందము కొరకై అవమానమును నిర్లక్ష్యపెట్టి, సిలువను సహించి, దేవుని సింహాసనము యొక్క కుడిపార్శ్వమున ఆసీనుడై యున్నాడు.**

యాకోబు పేర్కొన్న ప్రవక్తల ఓర్పుని చూడండి. తన శ్రమలన్నిటిలో ఓర్పుతో ఉన్న యోబు గురించి ఆలోచించండి. నువ్వు కేవలం ఓర్పుగా ఉండాలి. యేసు తన ముందు ఉంచబడిన ఆనందాన్ని చూచి సిలువను సహించాడు. దేవుడు నీకిచ్చిన దర్శనాన్ని ఉంచుకో. అసాధ్యంగా అనిపించినా, దేవుడు నీకిచ్చిన దర్శనాన్ని తిరిగి మొదలుపెట్టు, తాజాగా ఉండేలా చూడు. నువ్వు రాత్రి వేళలగుండా వెళ్తుండగా వాటితోపాటు ముందుకి వెళ్లడానికి, ఆ దర్శనం నెరవేరినట్టు ఆలోచన చేయి.

## మనకు అన్ని సమాధానాలు అన్నిసార్లూ దొరకవు

**ద్వితీయోపదేశకాండము 29:29**

**రహస్యములు మన దేవుడైన యెహోవాకు చెందును. అయితే మనము ఈ ధర్మశాస్త్ర వాక్యములన్నిటి ననుసరించి నడుచుకొనునట్లు బయలుపరచబడినవి యెల్లప్పుడు మనవియు మన సంతతి వారివియు నగునని చెప్పుదురు.**

దాదాపుగా మనందరం పరలోకానికి ఇవతలవైపు సమాధానాలు దొరకని ప్రశ్నలకు పరిష్కారం పొందాలనే వైఖరితో ఉంటాం. మన ప్రశ్నలన్నిటికీ సమాధానం చెప్పడానికి దేవుడు బాధ్యుడు కాదు.

ఆయన మనం తెలుసుకోవలసిన దానినంతటినీ లేఖనాల్లో ఇచ్చాడు. జీవితంలోని రాత్రి ఋతువుల్లో, మనం అడిగే ప్రశ్నలు చాలా ఉండొచ్చు—వాటిలో చాలా వాటికి జవాబు లేకుండా మిగిలిపోవచ్చు. అయితే, జవాబు పొందని ప్రశ్నలు నీ జీవితాన్ని ఆపివేసేందుకు అనుమతించవద్దు. వాటితోపాటు ముందుకి వెళ్ళండి! నువ్వు పరలోకానికి వెళ్లినప్పుడు వాటికి సమాధానాలు దొరుకుతాయి. ప్రస్తుతానికి, నీ పరుగుపందెం ముగించడానికి పరుగెత్తు. మనం "ఎందుకు?" అనే ప్రశ్నలు వేయడం ఆపి దేవుని ప్రణాళికతో ముందుకి వెళ్లవలసిన సమయాలు ఉంటాయి!

## దేవుని పిలుపుకు నమ్మకంగా ఉండు, పని చేస్తూ ఉండు

**1 కొరింథీయులకు 15:58**
**కాగా నా ప్రియ సహోదరులారా, మీ ప్రయాసము ప్రభువునందు వ్యర్థము కాదని యెరిగి, స్థిరులును, కదలని వారును, ప్రభువు కార్యాభివృద్ధి యందు ఎప్పటికిని ఆసక్తులునై యుండుడి.**

**2 తిమోతికి 4:2**
**వాక్యమును ప్రకటించుము. సమయమందును అసమయమందును ప్రయాసపడుము. సంపూర్ణమైన దీర్ఘశాంతముతో ఉపదేశించుచు ఖండించుము, గద్దించుము, బుద్ధి చెప్పుము.**

మనం మన జీవితంలో రాత్రి వేళల్లోనో లేక కష్టకాలం గుండానో వెళ్తున్నంత మాత్రాన, మన జీవితంలో దేవుని పిలుపునుంచి పూర్తిగా విరమించుకోమని కాదు. మనలో కొంతమందికి అన్నీ తేలిగ్గా ఉన్నప్పుడు మాత్రమే దేవుని సేవించే అలవాటు ఉంటుంది. జీవితం కొంత కష్టంగా ఉన్నప్పుడు, సేవలోని అన్ని పాలుపంపుల నుండి విరమించుకొని, నేను అనే మన సొంత కవచంలోకి వెళ్తుంటాం. మనం ఇతరుల గురించి ఆలోచించం. మన జీవితంలో దేవుని పిలుపుకు మన స్పందన, "పరలోకపు పిలుపుకు" "హృదయ-స్పందనగా" ఉండడానికి బదులు పరిస్థితుల మీద ఆధారపడి ఉన్నట్టుగా కనబడుతుంది. అలా కాకుండా, నువ్వు ఉన్న జీవిత ఋతువుతో నిమిత్తం లేకుండా దేవుని పిలుపుకు నమ్మకంగా ఉండు. నువ్వు ఉన్న జీవిత ఋతువుతో నిమిత్తం లేకుండా, నువ్వు ఏం చెయ్యాలని దేవుడు కోరుకుంటున్నాడో

దాన్ని చెయ్యి. కొన్నిసార్లు పైకి మరి కొన్నిసార్లు క్రిందికి ఊగిసలాడే క్రైస్తవునిగా ఉండొద్దు. ఆత్మ ఫలం ఏంటంటే మితానుభవం లేక ఆశానిగ్రహం (గలతియులకు 5:22)—పరిస్థితులకు అతీతంగా నిలకడగా ఉండే సామర్థ్యం!

## పాఠాలు నేర్చుకోవాలి, అవసరమైన మార్పులు చేసుకోవాలి, తెలివిగా ఉండాలి

నేర్చుకోవలసిన ప్రత్యేక పాఠాలు ఉన్నాయి, మన జీవితంలో ప్రత్యేకమైన మార్పుల అవసరత ఉంది—మన వ్యక్తిత్వం, ప్రవర్తన, మనం పనులు చేసే తీరులో మార్పురావాలి. మనం వీటిని నేర్చుకొని మార్పులు చేసుకొనేవరకు—మనం పరిపక్వానికి వచ్చి పండే స్థితి వచ్చేవరకు—మన ఋతువు మారదు.

# 7

# నా ఉదయం ఎప్పుడు ఉదయిస్తుంది?

మనలో చాలమందికి మనం రాత్రివేళలో ఉన్నామని గ్రహించడానికి ఏ ఇబ్బంది ఉండదు, కానీ ఎప్పుడు తెల్లవారుతుందని ప్రశ్నించాలనుకుంటాం. త్వరగా తెల్లవారడం కోసం ఏం చేయాలనే ఆతృతతో ఉంటాం. దేవుడు సమయాన్ని మనం చూసినట్టు చూడడని మనం అర్థం చేసుకోవాలి. సాధారణంగా, దేవుడు కల్పించుకొని మన దు:ఖాన్ని వెంటనే నాట్యంగా మార్చాలని కోరుకుంటాం. అయితే, దేవుని సమయ అవగాహనకి మన దానికి చాలా తేడా ఉంటుంది.

**2 పేతురు 3:8**
**ప్రియులారా, ఒక సంగతి మరచిపోకుడి. ఏమనగా ప్రభువు దృష్టికి ఒక దినము వెయ్యి సంవత్సరముల వలెను, వెయ్యి సంవత్సరములు ఒక దినము వలెను ఉన్నవి.**

**కీర్తనల గ్రంథము 90:4**
**నీ దృష్టికి వేయి సంవత్సరములు గతించిన నిన్నటివలె నున్నవి, రాత్రియందలి యొక జామువలె నున్నవి.**

## మనం అవసరమైన మార్పులు చేసేవరకు దేవుడు వేచి ఉంటాడు

**యెషయా 58:6-11**
**6దుర్మార్గులు కట్టిన కట్లను విప్పుటయు కాడిమాను మోకులు తీయుటయు బాధింపబడిన వారిని విడిపించుటయు ప్రతికాడిని విరుగగొట్టుటయు నే నేర్పరచుకొనిన ఉపవాసము గదా?**
**7-8నీ ఆహారము ఆకలిగొనిన వారికి పెట్టుటయు నీ రక్తసంబంధికి ముఖము తప్పింపకుండుటయు దిక్కుమాలిన బీదలను నీ యింట చేర్చుకొనుటయు వస్త్రహీనుడు నీకు కనబడినప్పుడు వానికి వస్త్రము లిచ్చుటయు. ఇదియే గదా నాకిష్టమైన ఉపవాసము. ఆలాగున నీవు చేసిన యెడల నీ వెలుగు వేకువ చుక్కవలె ఉదయించును. స్వస్థత నీకు శీఘ్రముగా లభించును. నీ నీతి నీ ముందర నడచును. యెహోవా మహిమ నీ సైన్యపు వెనుకటి భాగమును కావలికాయును.**

**[9]అప్పుడు నీవు పిలువగా యెహోవా ఉత్తరమిచ్చును. నీవు మొఱ్ఱపెట్టగా ఆయన -నేనున్నాననును. ఇతరులను బాధించుటయు వ్రేలుపెట్టి చూపి తిరస్కరించుటయు చెడ్డదానిని బట్టి మాటలాడుటయు నీవు మాని**
**[10]ఆశించిన దానిని ఆకలిగొనిన వానికిచ్చి శ్రమపడిన వానిని తృప్తిపరచిన యెడల చీకటిలో నీ వెలుగు ప్రకాశించును. అంధకారము నీకు మధ్యాహ్నము వలె నుండును.**
**[11]యెహోవా నిన్ను నిత్యము నడిపించును. క్షామకాలమున ఆయన నిన్ను తృప్తిపరచి నీ యెముకలను బలపరచును. నీవు నీరు కట్టిన తోట వలెను ఎప్పుడును ఉబుకుచుండు నీట ఊట వలెను ఉండెదవు.**

మనం మొండిగా ఉండి మన జీవితంలో అవసరమైన మార్పులు చేయడానికి ఇష్టపడకపోతే, రాత్రి వేళలు దీర్ఘంగా అయ్యి, తెల్లవారడం ఆలస్యమౌతుంది.

పైన పేర్కొన్న లేఖన భాగంలో, "ఆలాగున నీవు చేసినయెడల" చాలా ప్రాముఖ్యమైనది. *"ఆలాగున నీవు చేసినయెడల నీ వెలుగు వేకువ చుక్కవలె ఉదయించును"* (యెషయా 58:10). ఎప్పుడు? దేవుడు అతని నుండి అడిగింది ఆ వ్యక్తి చేసినప్పుడు. దుష్టత్వం ఆపాలి, అణచివేత ఆపాలి, ఆకలితో ఉన్న వారికి పెట్టాలి, అవసరంలో ఉన్న వారిని చూసుకోవాలి, అటువంటివారికి ఇవ్వకుండా దాచిపెట్టకూడదు.

మనం లేఖనాల్లో చూసినట్టు, 'కైరోస్' లేక "కాలం సంపూర్ణమవ్వడం" అంటే దేవుడు కోరుకుంటున్నట్టుగా ఒక వ్యక్తి జీవితంలో ఆ వ్యక్తి చుట్టూ ఉన్న పరిస్థితుల విషయంలో అన్నీ సమకూడి జరగడం. దేవుడు మన చుట్టూ ఉన్న వాటిని (మన చుట్టూ ఉన్న ప్రజలు, స్థలాలు, విషయాలు) తేలిగ్గా సరిచేయగలడు. ఆయన మనలో ఉన్న వాటిని కూడా (మన హృదయపు వైఖరులు, మన వ్యక్తిత్వం, ప్రజలతో మన సంబంధాలు లాంటివి) ఆయన కోరుకుంటున్నట్టుగా మారాలని వేచి ఉన్నాడు. మనం ఎంత త్వరగా ఆయన చిత్తం, ప్రణాళిక, ఉద్దేశాలకు తగినట్టుగా మార్చుకుంటామో, అంత త్వరగా రాబోయే జీవిత ఋతువులోకి మారవచ్చు.

## నువ్వు ప్రవేశించిన తీరు నువ్వు వెళ్ళే తీరుని నిర్దేశిస్తుంది

- దేవుడు నిన్ను లోపలికి తెస్తే, దేవుడే నిన్ను బయటికి తెస్తాడు.

- నీ సొంత అవివేకం చేత నువ్వు ప్రవేశిస్తే, అప్పుడు నువ్వు కొన్ని మార్పులు చేసుకొని బయటికి వచ్చే ముందు నీ పాఠాలను నేర్చుకోవాలి. నీ అవివేకాన్ని మార్చుకోవాలి.
- ప్రజలు నిన్ను లోపలికి తోస్తే, దేవుడు నిన్ను బయటికి లాగడానికి ప్రజలనే వాడుకుంటాడు! యోసేపు సంగతి చూడండి. అతన్ని పోతీఫరు భార్య చెరసాలలోకి నెట్టింది. దేవుడు అతన్ని బయటికి తేవడానికి రొట్టెలు చేసేవాడిని వాడుకున్నాడు.
- శత్రువు గనుక తీవ్రతతో వచ్చినప్పుడు నువ్వు గనుక నిలబడగలిగితే, అప్పుడు అదే శత్రువు నీ నుండి పారిపోతాడు.

## ఉల్లాసంగా ఉండు

మన రాత్రి వేళల్లో నిరీక్షణను ఇచ్చే అద్భుతమైన లేఖన భాగాలతో నేను ముగించాలనుకుంటున్నాను. నేను నా రాత్రి వేళల గుండా వెళ్తుండగా ఈ వచనాలు నాకు గొప్ప ప్రోత్సాహంగా ఉన్నాయి.

**ఆదికాండము 41:51,52**
**51అప్పుడు యోసేపు -దేవుడు నా సమస్తబాధను నా తండ్రియింటి వారినందరిని నేను మరచిపోవునట్లు చేసెనని చెప్పి తన జ్యేష్ఠకుమారునికి మనష్షే అను పేరు పెట్టెను.**
**52తరువాత అతడు -నాకు బాధ కలిగిన దేశమందు దేవుడు నన్ను అభివృద్ధి పొందించెనని చెప్పి, రెండవ వానికి ఎఫ్రాయిము అను పేరు పెట్టెను.**

యోసేపు ప్రధానమంత్రి అయిన తర్వాత, అతనికి ఇద్దరు పిల్లలు పుట్టారు. మొదటి వానికి మనష్షే అని రెండవవానికి ఎఫ్రాయిము అని పేరు పెట్టాడు. వారి ఇద్దరి పేరుల అర్థాలు యోసేపు తన జీవితంలో సహించినవాటి వెలుగులో విశేషమైనవి. నీవు శ్రమపడిన భూమిలోనే దేవుడు నిన్ను ఫలింపజేయగలడు (ఆదికాండము 41:51,52). ఆమెన్! దేవుడు పనిచేసే విధానం అలాగే ఉంటుంది. నువ్వు కఠిన సమయం గుండా వెళ్తుండవచ్చు. నువ్వు దేనిగుండానైతే వెళ్తున్నావో దాని ఫలితంగా మానసిక గాయాలు అవుతాయేమో అని ఆందోళన ఉండవచ్చు. ధైర్యంగా ఉండు! ఎందుకంటే బైబిల్ యొక్క దేవుడు నీ పోరాటాల జ్ఞాపకాలను కూడా తుడిచివేస్తానని వాగ్దానం చేస్తున్నాడు. అది ఆశ్చర్యం కాదా! మనం అద్భుతమైన దేవుణ్ణి సేవిస్తున్నాం. ఈ రోజున,

నేను సహించిన కఠిన సమయాలను వెనుతిరిగి చూచినప్పుడు, నేను నేర్చుకున్న పాఠాలను గురించి, ఆయన నాతో పంచుకున్న విలువైన సత్యాలను గురించి నేను దేవునికి కృతజ్ఞతలు చెప్పగలుగుతున్నాను. నేను వ్రాసిన కొన్ని పుస్తకాలు, **"శుద్ధిచేయువాని అగ్ని"** మరియు **"ప్రతి ఉద్దేశానికి ఒక సమయం"** లాంటివి, నేను నా జీవితంలో కఠిన సమయాలగుండా వెళ్తున్నప్పుడు నేర్చుకున్న పాఠాల ఫలితమే.

**కీర్తనల గ్రంథము 30:5**
**ఆయన కోపము నిమిషమాత్రముండును ఆయన దయ ఆయుష్కాలమంతయు నిలుచును. సాయంకాలమున ఏడ్పు వచ్చి, రాత్రి యుండినను ఉదయమున సంతోషము కలుగును.**

**కీర్తనల గ్రంథము 30:11,12**
**11నా ప్రాణము మౌనముగా నుండక నిన్ను కీర్తించునట్లు నా అంగలార్పును నీవు నాట్యముగా మార్చి యున్నావు.**
**12నీవు నా గోనెపట్ట విడిపించి, సంతోషవస్త్రము నన్ను ధరింపజేసి యున్నావు. యెహోవా నా దేవా, నిత్యము నేను నిన్ను స్తుతించెదను.**

**కీర్తనల గ్రంథము 102:13**
**నీవు లేచి సీయోనును కరుణించెదవు, దాని మీద దయచూపుటకు కాలము వచ్చెను, నిర్ణయకాలమే వచ్చెను.**

ఉదయం వస్తుంది! మనం రాత్రంతా ఏడ్వవచ్చు కానీ తప్పక తెల్లవారుతుందనే ధైర్యాన్ని కలిగి ఉందాం (కీర్తనల గ్రంథము 30:5). దేవుడు మన దు:ఖాన్ని నాట్యంగా మార్చగలడు, అందుకు ఇష్టంగా కూడా ఉన్నాడు. ఆయన మన గోనెపట్టను తీసివేసి సంతోషవస్త్రాన్ని ఇస్తాడు (కీర్తనల గ్రంథము 30:11,12). దేవుడు దాన్ని చేయగలడు. ఆయన వాక్కు మీద విశ్వాసం ఉంచండి. నీ జీవితంలో "నిర్ణయ సమయం" వచ్చినప్పుడు, దేవుడు దయను చూపడంలో విఫలం కాడు. కానీ ఆ సమయం వచ్చేవరకు మనం నిరీక్షణ కోల్పోకుండా వేచి ఉండడానికి పిలువబడ్డాం. ఎక్కడో ప్రకాశమానంగా ఉందని కష్టపరిస్థితి నుండి పారిపోయే తప్పని చెయ్యొద్దు. దేవుని సమయం కోసం వేచి ఉండు. దేవునికంటే ముందు పరిగెత్తాలని చూడొద్దు. నీ పాఠాలను త్వరగా నేర్చుకో. దేవుని దయను నీ వద్దకు రానివ్వు. దయను చూపే

## సమయం వస్తుంది!

# నిన్ను ప్రేమించే దేవుడు నీకు తెలుసా?

దాదాపు 2000 సంవత్సరాల క్రితం, దేవుడు మనిషిగా ఈ ప్రపంచంలోకి వచ్చాడు. అతని పేరు యేసు. అతను సంపూర్ణ పాపరహిత జీవితాన్ని జీవించాడు. యేసు శరీరరూపము దాల్చిన దేవుడు అయినందున, ఆయన చెప్పిన మరియు చేసిన ప్రతిదీ మనకు దేవుణ్ణి వెల్లడి చేసింది. ఆయన పలికిన మాటలు దేవుని మాటలు. ఆయన చేసిన పన ఎన్నో అద్భుతాలు చేశాడు. అతను రోగులను మరియు బాధపడతున్నవారిని స్వస్థపరిచాడు. అతను గుడ్డివారికి చూపును దయచేసాడు, చెవిటివారికి వినికిడిని ఇచ్చాడు, కుంటివారిని లేవనెత్తి నడిపించాడు మరియు అన్ని రకాల రోగాలను మరియు వ్యాధులను నయం చేశాడు. అతను కొన్ని రొట్టెలను అద్భుతంగా విస్తరింపజేసి ఆకలితో ఉన్నవారికి ఆహారంగా ఇచ్చాడు, తుఫానును శాంతింపజేసాడు మరియు అనేక ఇతర అద్భుతకార్యాలు చేశాడు.

**ఈ కార్యాలన్నీ దేవుడు మంచివాడని, ప్రజలు క్షేమంగా, సంపూర్ణంగా, ఆరోగ్యంగా మరియు సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాడని మనకు తెలియజేస్తున్నాయి. దేవుడు ప్రజల అవసరాలను తీర్చాలని కోరుకుంటున్నాడు.**

అలాంటప్పుడు దేవుడు మనిషిగా మారి మన ప్రపంచంలోకి అడుగు పెట్టాలని ఎందుకు నిర్ణయించుకుంటాడు? యేసు ఎందుకు వచ్చాడు?

మనమందరం పాపం చేసి, మనలను సృష్టించిన దేవుని యెదుట అయోగ్యులుగా ఉన్నాము. పాపం వలన పరిణామాలు ఉంటాయి . పాపం అనేది దేవునికి మరియు మానవునికి మధ్య ఉన్న దాటలేని ఒక గొప్ప గోడ లాంటిది. పాపం మనల్ని దేవుని నుండి వేరు చేస్తుంది. అది మనల్ని సృష్టించిన సృష్టికర్తతో సహవాసాన్ని కలిగి ఉండకుండా అడ్డుకుంటుంది. అందుకే, మనలో చాలా మంది ఈ వెలితిని ఇతర విషయాలతో పూరించడానికి ప్రయత్నిస్తాము.

మన పాపాల యొక్క మరొక పరిణామం దేవుని నుండి శాశ్వతంగా విడిపోవడం. దేవుని న్యాయస్థానంలో, పాపానికి శిక్ష మరణం. మరణం అనేది నరకంలో దేవుని నుండి శాశ్వతంగా విడిపోవడం.

కానీ శుభవార్త ఏమిటంటే, మనం పాపం నుండి విముక్తి పొంది దేవునికి పునరుద్ధరింపబడవచ్చు. ***"ఏలయనగా పాపమువలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసునందు నిత్యజీవము."* (రోమా 6:23)** అని బైబిల్ చెబుతోంది. యేసు సిలువపై మరణించి సర్వ లోక పాపాలకు పరిహారం చెల్లించాడు. మూడు రోజుల తరువాత, అతను పునరుద్ధరించి (తిరిగి లేచి), అనేకమందికి తనను తాను సజీవంగా ప్రత్యక్షపరచుకొని పరలోకానికి తిరిగి వెళ్ళాడు.

దేవుడు ప్రేమామయుడు మరియు దయగల దేవుడు. ఏ మనిషి కుడా నరకానికి చేరుకోవాలని అతను కోరుకోడు. కాబట్టి, సర్వ మానవ జాతి పాపం మరియు దాని శాశ్వత పరిణామాల నుండి విముక్తినిచ్చే ఒక మార్గాన్ని అందించడానికి ఆయన వచ్చాడు. అతను పాపులను రక్షించడానికి వచ్చాడు—నీ వంటి మరియు నా వంటి వారిని పాపం మరియు శాశ్వతమైన మరణం నుండి రక్షించడానికి వచ్చాడు.

ఈ ఉచిత పాప క్షమాపణను పొందాలంటే, మనం కేవలం ఒక్కటి మాత్రమే చేయాలని బైబిల్ చెబుతోంది—ప్రభుపైన యేసుక్రీస్తు సిలువపై చేసిన దానిని నమ్మి, అంగీకరించి, ఆయనను హృదయపూర్వకంగా విశ్వసించాలి.

**"*ఆయనయందు విశ్వాసముంచువాడెవడో వాడు ఆయన నామము మూలముగా పాపక్షమాపణ పొందును...*" (అపొస్తలుల కార్యములు 10:43).**

**"*...యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించినయెడల, నీవు రక్షింపబడుదువు.*" (రోమా 10:9).**

మీరు కూడా ప్రభుపైన యేసుక్రీస్తును విశ్వసిస్తే మీ పాపాలకు క్షమాపణ మరియు పాప ప్రక్షాళనను పొందవచ్చు.

ప్రభుపైన యేసుక్రీస్తును విశ్వసించాలని మరియు సిలువపై ఆయన మీ కోసం చేసిన కార్యాన్ని మీరు విశ్వసించాలని నిర్ణయించుకోవడంలో మీకు సహాయపడటానికి ఈ క్రింది ప్రార్థన. ఈ ప్రార్థన యేసు మీ కోసం చేసిన దానికి మీ అంగీకారాన్ని తెలియజేయడానికి మరియు మీ పాపాలకు క్షమాపణ మరియు ప్రక్షాళనను పొందడంలో మీకు సహాయం చేస్తుంది. ఈ ప్రార్థన ఒక మార్గదర్శకం మాత్రమే. మీరు మీ స్వంత మాటలలో కూడా ప్రార్థించవచ్చు.

*యేసు ప్రభువా, సిలువపై మీరు నా కోసం ఏమి చేశారో ఈ రోజు నేను అర్థం చేసుకున్నాను. మీరు నా కోసం మరణించారు, మీరు మీ విలువైన రక్తాన్ని చిందించారు మరియు నేను క్షమించబడేలా నా పాపాలకు వెలను చెల్లించారు. నిన్ను విశ్వసించే వారు తమ పాపాలకు క్షమాపణ పొందుతారని బైబిల్ నాకు చెబుతోంది.*

*ఈ రోజు, నేను నిన్ను విశ్వసించాలని నిర్ణయించుకుంటున్నాను మరియు మీరు నా కోసం సిలువపై మరణించడం మరియు మృతులలో నుండి తిరిగి లేవడం వంటి వాటిని నమ్మి, అంగీకరించాలని నిర్ణయించుకుంటున్నాను. నా స్వంత మంచి పనుల ద్వారా నన్ను నేను రక్షించుకోలేనని నాకు తెలుసు,*

*అలాగే మరే వ్యక్తి నన్ను రక్షించలేడు. నేను నా పాపాలకు క్షమాపణ పొందలేను.*

*ఈ రోజు, మీరు నా కోసం మరణించారని, మీరు నా పాపాలకు వెలను చెల్లించారని, మీరు మృతులలో నుండి తిరిగి లేచారని నేను నా హృదయంలో విశ్వసిస్తున్నాను మరియు నా నోటితో ఒప్పుకుంటున్నాను, మరియు మీపై విశ్వాసం ద్వారా, నేను నా పాపాలకు క్షమాపణ మరియు ప్రక్షాళనను పొందుతున్నాను.*

*యేసయ్య, నీకే కృతజ్ఞతలు. నిన్ను ప్రేమించడానికి, నిన్ను మరింత తెలుసుకోవటానికి మరియు నీకు నమ్మకంగా ఉండటానికి నాకు సహాయం చెయ్యి.*

*ఆమెన్.*

# ఆల్ పీపుల్స్ చర్చ్ గురించి

బెంగుళూరు నగరానికి ఉప్పు మరియు వెలుగుగా వుండటం, మన దేశానికి మరియు ఇతర దేశాలకు స్వరంగా వుండటం, మా ఆల్ పీపుల్స్ చర్చ్ యొక్క దర్శనం.

ఆల్ పీపుల్స్ చర్చ్ యేసును ప్రేమించే, వాక్యాన్ని కేంద్రీకరించిన, ఆత్మతో నిండిన, ఒక కుటుంబ చర్చి, ఒక శిక్షణా కేంద్రం, మిషన్స్ మీద దృష్టి ఉంచి ప్రపంచాన్ని చెరుకోవలనుకునే చర్చి.

- ఒక **కుటుంబ చర్చి**గా, మేము క్రీస్తు-కేంద్రీకృత సహవాసంలో ఒక సంఘంగా కలిసి పెరుగుతాము, దేవుని సంఘంగా ఒకరినొకరు ప్రేమతో సంరక్షించుకుంటూ సేవ చేసుకుంటాము.

- ఒక **శిక్షణా కేంద్రం**గా, మేము ప్రతి విశ్వాసిని విజయవంతంగా జీవించడానికి, క్రీస్తువలె పరిణతి చెందడానికి మరియు వారి జీవితం పట్ల దేవుని ఉద్దేశాలను నెరవేర్చడానికి శిక్షణ ఇస్తాము.

- **మిషన్స్ మీద దృష్టి ఉంచె** ఒక చర్చిగా, దేవుని వాక్యం మరియు పరిశుద్ధాత్మ శక్తి యొక్క అద్భుతమైన ప్రదర్శనల ద్వారా యేసు క్రీస్తు యొక్క సువార్తతో మా నగరం, దేశం మరియు ఇతర దేశాలను ఆశీర్వదించడానికి మేము అర్థవంతమైన పరిచర్య చేస్తాము.

- **ప్రపంచాన్ని చెరుకోవలనుకునే** ఒక చర్చిగా, దేవుని రాజ్యం కోసం తమ ప్రాంతాలను ప్రభావితం చేయగల దైవభక్తిగల నాయకులను మరియు పరిశుద్ధాత్మతో నిండిన చర్చిలను పెంపొందించడానికి మేము స్థానికంగా మరియు ప్రపంచవ్యాప్తంగా సేవ చేస్తాము.

APC లో, మేము దేవుని పరిశుద్ధాత్మ అభిషేకం ద్వారా సంపూర్ణ మరియు రాజీపడని దేవుని వాక్యాన్ని అందించడానికి కట్టుబడి ఉన్నాము. మంచి సంగీతం, సృజనాత్మక ప్రదర్సనలు, అద్భుతమైన విశ్వాస జ్ఞానము, సమకాలీన పరిచర్య పద్ధతులు, సరికొత్త సాంకేతికతలు మరియు ఇతర సంకేతాలు—అద్భుతాలు, సుచక క్రియలు మరియు ఆత్మ సంబంధమైన వరములతో, పరిశుద్ధాత్మ శక్తితో (1 కొరింథీయులకు 2:4,5; హెబ్రీయులకు 2:3,4) దేవుని వాక్యాన్ని ప్రకటించే దేవుడు నియమించిన విధానాన్ని ఎన్నటికీ ప్రత్యామ్నాయం చేయవని మేము నమ్ముతున్నాము. యేసే మా నేపథ్యం, దేవుని వాక్యమే మా విషయ సూచిక, పరిశుద్ధాత్మ యొక్క శక్తి మా పద్ధతి, ప్రజలే మా పిలుపు మరియు మా లక్ష్యం క్రీస్తు వంటి పరిపక్వత.

బెంగుళూరులో మా ప్రధాన స్థావరంతోపాటు, ఆల్ పీపుల్స్ చర్చి భారతదేశంలో అనేక ఇతర చర్చిలను కలిగి ఉంది. ఆల్ పీపుల్స్ చర్చి స్థానాల యొక్క ప్రస్తుత జాబితా మరియు సంప్రదింపు సమాచారాన్ని పొందడానికి, దయచేసి మా వెబ్‌సైట్ **apcwo.org/locations**ను సందర్శించండి లేదా **contact@apcwo.org**కి ఇమెయిల్ పంపండి.

# ఉచిత ప్రచురణలు

A Church in Revival
A Real Place Called Heaven
A Time for Every Purpose
Ancient Landmarks
Baptism in the Holy Spirit
Being Spiritually Minded and Earthly Wise
Biblical Attitude Towards Work
Breaking Personal and Generational Bondages
Change
Code of Honor
Divine Favor
Divine Order in the Citywide Church
Don't Compromise Your Calling
Don't Lose Hope
Equipping the Saints
Foundations (Track 1)
Fulfilling God's Purpose for Your Life
Gifts of the Holy Spirit
Giving Birth to the Purposes of God
God Is a Good God
God's Word—The Miracle Seed
How to Help Your Pastor
Integrity
Kingdom Builders
Laying the Axe to the Root
Living Life Without Strife
Marriage and Family
Ministering Healing and Deliverance
Offenses—Don't Take Them
Open Heavens
Our Redemption
Receiving God's Guidance
Revivals, Visitations and Moves of God
Shhh! No Gossip!
Speak Your Faith
The Conquest of the Mind
The Father's Love
The House of God
The Kingdom of God
The Mighty Name of Jesus
The Night Seasons of Life
The Power of Commitment
The Presence of God
The Redemptive Heart of God
The Refiner's Fire
The Spirit of Wisdom, Revelation and Power
The Wonderful Benefits of Praying in Tongues
Timeless Principles for the Workplace
Understanding the Prophetic
Water Baptism
We Are Different
Who We Are in Christ
Women in the Workplace
Work—Its Original Design

కొత్త పుస్తకాలు క్రమం తప్పకుండా విడుదలవుతాయి. ఆల్ పీపుల్స్ చర్చ్ క్రిస్టియన్ పుస్తకాలను .PDF, ఆడియో మరియు ఇతర ఫార్మాట్లలో ఉచితంగా డౌన్‌లోడ్ చేయడానికి దయచేసి **apcwo.org/books** ని సందర్శించండి. వీటిలో చాలా పుస్తకాలు ఇతర భాషల్లో కూడా అందుబాటులో ఉన్నాయి. ఉచిత ఆడియో మరియు వీడియో ప్రసంగాలు, ఉపన్యాస పాఠాలు మరియు అనేక ఉచిత ఇతర వనరుల కోసం **apcwo.org/sermons** ని కూడా సందర్శించండి.

# క్రిసాలిస్ కౌన్సెలింగ్

క్రిసాలిస్ కౌన్సెలింగ్ మనుషుల జీవితంలోని సవాళ్లను ఎదుర్కోవడానికి మరియు అధిగమించడానికి వ్యక్తిగత సలహాలను అందిస్తుంది. క్రిసాలిస్ కౌన్సెలింగ్ అనేది శిక్షణ పొందిన మరియు అనుభవజ్ఞులైన క్రైస్తవ సలహాదారుల నిపుణుల బృందం.

మా సేవలు అన్ని వయసుల వారి కోసం అందించబడతాయి మరియు జీవితంలోని అనేక సవాళ్లను పరిష్కరిస్తాయి.

**యుక్తవయస్కులు**
**వ్యక్తిగత సర్దుబాట్లు**
**సంబంధాల సవాళ్లు**
**విద్యాసంబంధమైన వెనుకబాటు**
**పని సంబంధిత సమస్యలు**
**కుటుంబం / జంటలు: వివాహానికి ముందు, వైవాహిక**
**తల్లిదండ్రులు / పిల్లలు / తోబుట్టువులు / తోటివారు**
**ప్రవర్తన రుగ్మతలు**
**వ్యక్తిత్వ లోపాలు**
**మానసిక / భావోద్వేగ సమస్యలు**
**ఒత్తిడి / ట్రామా**
**ఆల్కహాల్ / మత్తుపదార్థాల దుర్వినియోగం**
**ఆధ్యాత్మిక సమస్యలు**
**జీవిత శిక్షణ**

క్రిసాలిస్ కౌన్సెలింగ్ సేవలకు రుసుములు సరసమైనవి మరియు అందుబాటులో ఉంటాయి.

మా శిక్షణ పొందిన సలహాదారుల బృందంలో ఒకరితో అపాయింట్‌మెంట్ షెడ్యూల్ చేయడానికి:

**వెబ్‌సైట్**: **chrysalislife.org**
**ఫోన్:** +91-80-25452617 or toll-free (భారతదేశంలో) 1-800-300-00998
**ఇమెయిల్**: **counselor@chrysalislife.org**

క్రిసాలిస్ కౌన్సెలింగ్ అనేది ఆల్ పీపుల్స్ చర్చి & వరల్డ్ ఔట్రీచ్ యొక్క పరిచర్య.

# ఆల్ పీపుల్స్ చర్చ్‌తో భాగస్వాములు కండి

ఆల్ పీపుల్స్ చర్చి దాని స్థానిక చర్చి స్వంత సరిహద్దులను దాటి భారతదేశం అంతటా పరిచర్య చేస్తోంది, ప్రత్యేకించి ఉత్తర భారతదేశం. (అ) నాయకులను బలపరచడం, (ఆ) యువకులను పరిచర్యకు శిక్షణ చేయడం మరియు (ఇ) క్రీస్తు శరీరాన్ని నిర్మించడంపై ప్రత్యేక దృష్టి ఉంచుతుంది. యువకుల కోసం అనేక శిక్షణా సదస్సులు మరియు "క్రైస్తవ నాయకుల సదస్సు" ఏడాది పొడవునా జరుగుతాయి. అదనంగా, వాక్యం మరియు పరిశుద్ధాత్మలో విశ్వాసులను శిక్షణ చేసే ఉద్దేశ్యంతో అనేక వేల ప్రచురణల కాపీలు ఇంగ్లీష్ మరియు ఇతర భారతీయ భాషలలో ఉచితంగా పంపిణీ చేయబడతాయి.

ఒక పర్యాయ బహుమతి లేదా నెలవారీ ఆర్థిక బహుమతిని పంపడం ద్వారా ఆర్థికంగా మాతో భాగస్వామిగా ఉండటానికి మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. మన దేశం అంతటా ఈ పనిలో మాకు సహాయం చేయడానికి మీరు పంపగల మొత్తం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

"All Peoples Church"కి చెల్లించాల్సిన చెక్కు / బ్యాంక్ డ్రాఫ్ట్ ద్వారా మీరు మీ బహుమతిని మా కార్యాలయ చిరునామాకు పంపవచ్చు. లేదంటే, మీరు మా బ్యాంక్ ఖాతా వివరాలను ఉపయోగించి బ్యాంక్ బదిలీ ద్వారా నేరుగా మీ సహకారాన్ని చెల్లించవచ్చు.

**ఖాతా పేరు:** All Peoples Church<br>
**ఖాతా సంఖ్య:** 50200068829058<br>
**IFSC కోడ్:** HDFC0004367<br>
**బ్యాంకు:** HDFC Bank, 7M/308 80 Ft Rd, HRBR Layout, Kalyan Nagar, Bengaluru - 560043, Karnataka.

**దయచేసి గమనించండి:** ఆల్ పీపుల్స్ చర్చి భారతదేశం ఆధారిత బ్యాంక్ ఖాతా నుండి మాత్రమే బ్యాంక్ విరాళాలను ఆమోదించగలదు. మీ సహకారాన్ని అందించేటప్పుడు, కావాలనుకుంటే, మీరు మీ సహకారాన్ని ఉపయోగించాలనుకుంటున్న నిర్దిష్ట అన్ని పీపుల్స్ చర్చి శాఖను సూచించవచ్చు. అదనపు వివరాల కోసం, దయచేసి **apcwo.org/give** ని సందర్శించండి.

అలాగే, దయచేసి మీకు వీలైనప్పుడల్లా మా కోసం మరియు మా పరిచర్య కోసం ప్రార్థించండి.

**ధన్యవాదాలు, దేవుడు మిమ్ములను దీవించుగాక!**


DOWNLOAD THE FREE APP!

*Search for*

"All Peoples Church Bangalore"
in the App or Google play stores.

Available on the App Store

ANDROID APP ON Google play




***A daily 5-minute video devotional.***
***A daily Bible reading and prayer guide.***
***5-minute Sermon summary.***
***Toolkit with Scriptures on various topics to build faith and information to share the Gospel.***
***Resources with sermons, sermon notes, TV programs, books, music and more.***

*IF YOU LOVE IT, TELL OTHERS ABOUT IT!*

# ఆల్ పీపుల్స్ చర్చ్ బైబిల్ కళాశాల

**apcbiblecollege.org**

భారతదేశంలోని బెంగుళూరులోని ఆల్ పీపుల్స్ చర్చ్ బైబిల్ కాలేజ్ మరియు మినిస్ట్రీ ట్రైనింగ్ సెంటర్, పరిశుద్ధాత్మతో నిండిన, అభిషేకించబడిన, ప్రయోగాత్మక శిక్షణ మరియు పరిచర్య కోసం పరిశుద్ధాత్మ యొక్క మానవాతీతమైన శక్తితో పాటు సిద్ధాంతపరమైన మరియు మేధోపరమైన దేవుని వాక్యంలో ఉత్తమ అధ్యయనాన్ని అందిస్తుంది. దైవిక స్వభావాన్ని, దేవుని వాక్యంలో లోతైన మూలాలను మరియు సంకేతాలు, అద్భుతాలు మరియు అద్భుతాల యొక్క శక్తివంతమైన ప్రదర్శనలను నొక్కిచెప్పే పరిచర్య కోసం ప్రభువుతో సన్నిహిత సంబంధం ద్వార ఒక వ్యక్తిని అభివృద్ధి చేయాలన్నది మా విశ్వాసం.

ఆల్ పీపుల్స్ చర్చ్ బైబిల్ కాలేజీ (APC-BC)లో, మంచి బోధనతో పాటు, మేము ప్రదర్శనలో దేవుని ప్రేమను, పరిశుద్ధాత్మ అభిషేకం మరియు ఉనికిని మరియు దేవుని మానవాతీతమైన పనిని నొక్కిచెబుతున్నాము. అనేకమంది యువకులు మరియు మహిళలు వారి జీవితాలపై దేవుని పిలుపును నెరవేర్చడానికి శిక్షణ పొందారు మరియు పంపబడ్డారు.

మేము మూడు కార్యక్రమాలను(ప్రోగ్రామ్‌లను) అందిస్తున్నాము.

- థియాలజీ మరియు క్రిస్టియన్ మినిస్ట్రీలో ఒక-సంవత్సరం సర్టిఫికేట్ (C.Th.)
- థియాలజీ మరియు క్రిస్టియన్ మినిస్ట్రీలో రెండు సంవత్సరాల డిప్లొమా (Dip.Th.)
- థియాలజీ మరియు క్రిస్టియన్ మినిస్ట్రీలో మూడు సంవత్సరాల బ్యాచిలర్స్ (B.Th.)

తరగతులు ప్రతి వారం, **సోమవారం నుండి శుక్రవారం వరకు, భారత కాలమానం ప్రకారం ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయి (UTC+5:30).** మేము మూడు అభ్యాస ఎంపికలను అందిస్తున్నాము.

- **క్యాంపస్‌లో**: క్యాంపస్‌లో వ్యక్తిగత తరగతులకు హాజరవుతారు.
- **ఆన్‌లైన్**: ఆన్‌లైన్‌లో ప్రత్యక్ష ఉపన్యాసాలకు హాజరవ్వండి.
- **ఇ-లెర్నింగ్**: **apcbiblecollege.org/elearn** ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా స్వీయ-గమన(మీకు వీలైనప్పుడు) అభ్యాసం పొందవచ్చు.థియాలజీ మరియు క్రిస్టియన్ మినిస్ట్రీలో మూడు సంవత్సరాల బ్యాచిలర్స్

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి మరియు కళాశాల, పాఠ్యాంశాలు, అర్హత ప్రమాణాలు, ట్యూషన్ ఖర్చుల గురించి మరింత సమాచారం కోసం మరియు దరఖాస్తు ఫారమ్‌ను డౌన్‌లోడ్ చేయడానికి, దయచేసి **apcbiblecollege.org**ని సందర్శించండి.

మనం మన జీవితంలోని ఒక్కో దశలో ఒక్కో కాలం అనుభవిస్తాము. మన జీవితంలోని కొన్ని అద్భుతమైన కాలాల మధ్య, మనం 'రాత్రి వేళలు' అని పిలవగలిగే కాలాల గుండా వెళ్ళవలసి ఉండవచ్చు. మనం 'రాత్రి వేళలను' గురించి అర్థం చేసుకోవడానికి ప్రయత్నించినప్పుడు, మనకు అనేక ప్రశ్నలకు సమాధానాలు అవసరమని మనము గ్రహించాలి...

రాత్రి వేళలకు కారణాలేమిటి?

అది ఎలా జరుగుతుంది?

రాత్రి ఎందుకు వస్తుంది?

చీకటి మధ్యలో నేనేం చెయ్యాలి?

ఎప్పుడు తెల్లవారుతుంది?

ఈ పుస్తకం ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇస్తుంది మరియు క్రీస్తు యేసుపై మనకున్న నిరీక్షణ కారణంగా కష్టమైన పరిస్థితుల మధ్య సరైన వైఖరిని కలిగి ఉండమని ప్రోత్సహిస్తుంది.

సాయంకాలమున ఏడ్పు వచ్చి, రాత్రి యుండినను ఉదయమున సంతోషము కలుగును.

All Peoples Church & World Outreach
# 319, 2nd Floor, 7th Main, HRBR Layout,
2nd Block, Kalyan Nagar, Bangalore 560 043
Karnataka, INDIA

Phone: +91-80-25452617
Email: contact@apcwo.org
Website: apcwo.org